ఆరు పేజీలు ఐ.బి0-1-6

29.6.54

హైద్రాబాద్ 27-6-54 ఆదివారం

ప్రత్యేకించి ఎన్నుకొనుటకు
అనేక రకముల అందమైన డిజైను గల
సిల్కు మరియు నూలు చీరెలు
ఇంకా
పురుషులకు ఉలెన్సు, సిల్కుస,
మరియు నూలు గుడ్డలు
సరసమైన తగ్గింపు ధరలకు దొరకును.
దక్కన్ క్లాథ్ హౌస్
ఆబిడ్ రోడ్, హైద్రాబాద్.

గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక
ఫోన్: నెం. 4280
100338
స్థాపితము 1925
రిజిష్టరు నెం. 45
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.
సంపుటము 7
సంచిక 148

ఇన్‌ఫెన్‌టోస్
పిల్లలను
సంతోషపరిచినప్పుడు
మీకు బిగువైన పట్టు నిచ్చును.
HYDERABAD CHEMICAL & PHARMACEUTICAL WORKS LTD. HYDERABAD-DECCAN

ఆసియాదేశాల సహకారాన్ని గూర్చి నెహ్రూ-చౌ సంప్రదింపులు

రాష్ట్రాల పునర్నిర్మాణం: కమీషన్ అధికారాలు

పండిట్ కుంజ్రూ వివరణ

హైద్రాబాద్, జూన్ 26

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ సభ్యుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ నేడు హైద్రాబాద్ వచ్చినప్పుడు పత్రికా ప్రతినిధులు కలుసుకొనగా భవిష్యత్తులో రాష్ట్రాలు వివిధంగా పునర్నిర్మించాలనే విషయం కమీషన్ తీర్పుపైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. భారత ప్రభుత్వం హాయిదరాబాద్ రాష్ట్ర విచ్ఛిత్తికి ఎన్నడూ అంగీకరించదనే వార్తను ఆయన దృష్టికి తెచ్చినప్పుడు పై విధంగా అన్నారు.

ఈ కమీషన్‌కు రాష్ట్రాల భవిష్యత్ నిర్మాణంలో అన్ని అధికారాలు గలవని ఆయనన్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణంలో భాషా ప్రధానాంశమే అయినా అదిఒక్కటే ప్రాతిపదిక కాదని ఆయన స్పష్టపరిచారు. ఆర్థిక స్వయంపోషకత్వం, పరిపాలనా సదుపాయం చేత క్షేత్రం [illegible] అంశాలేనన్నారు.

పార్ట్ ఎ, బి, సి. రాష్ట్రాలను నిలపాలా లేదా అనే విషయమునై కమీషన్ సిఫార్సు చేస్తుందా అని ప్రశ్నించగా ఈ ప్రశ్న కమీషన్ అధికారానికి లోబడి ఉంటుందని తనకుపూర్తిగా నమ్మకం కలగడం లేదన్నారు. అది దాని అధికారానికి లోబడి ఉంటే పరిశీలించబడుతుంది.

పునర్నిర్మించబడిన రాష్ట్రాలనాభా ఎంత ఉంటుందని ప్రశ్నించగా తాము యిప్పుడే తమ పనిని ప్రారంభించినందున ముందుగా ఏమీ చెప్పలేమన్నారు ఒక నిర్ణీత రాష్ట్రం కాంటనే విస్తీర్ణజనగాని లేక కొంతకాలం అనంతరం విస్తీర్ణజనగాని సిఫార్సు చేయడంలో కమీషన్‌కు ఆటంకం ఏమీ లేదన్నారు. ఈ కమీషన్ 1955 జూన్‌లో తన నివేదికను సమర్పిస్తుంది.

ఈ కమీషన్‌కు హాయిద్రాబాద్ రాష్ట్రంనుండి చాల ఎక్కువ నివేదికలే చేరినవి. కాని రాష్ట్ర ప్రభుత్వం నుండి మాత్రం కమీషన్‌కు ఏ విధమైన నివేదికా చేరలేదు, తమ అభిప్రాయాలను తెలుపవలసిందిగా కమీషన్ ముఖ్యమంత్రిని, యితర మంత్రులను ఆహ్వానిస్తుంది. అదే విధంగా ఇతర రాజకీయ పార్టీలను ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులను, సాంఘిక, విద్యా, ప్రజా సంస్థలను ఇంటర్వ్యూచేసి వారి అభిప్రాయాలు రికార్డు చేస్తుంది.

హైద్రాబాద్ ప్రజల ముందున్న సమస్య రాష్ట్రం విభజించబడాలా లేక యిద్దాతధంగా ఉండాలా, ఒక వేళ రాష్ట్ర విభజన జరిగితే తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటక ప్రాంతాల భవిష్యత్తే ఏమి కావాలి అనేది.

ఫజలాలీ కమీషన్ ఆగమనం

హయిద్రాబాద్, జూన్ 26

రాష్ట్రాల పునర్నిర్మాణ సందర్భంలో భారత ప్రభుత్వం నియమించిన ఫజలాలీ కమీషన్ అధ్యక్షుడు శ్రీ ఫజలలీ, పండిట్ హృదయనాథ్ కుంజ్రూ గారలు విమానంలో నేడుమద్రాసునుండి యిక్కడికి వచ్చారు.

ఈకమీషన్ కార్యదర్శి శ్రీ కాదిరి రేపు యిక్కడికి వస్తున్నారు.

కమీషన్ మూడోసభ్యుడు శ్రీ కె. ఎం. పణిక్కర్ భారత- చైనా ప్రధానమంత్రుల చర్చల సందర్భంలో ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్నారు. జూన్ 29వ తేదీన ఆయన యిక్కడికివస్తారు. ఆయన వచ్చినతరువాత కమీషన్ దర్యాప్తు పనిని ప్రారంభిస్తుంది.

ఈలోగా యిప్పటికే నగరంలో నున్న ఇరువురు సభ్యులు వివిధసంస్థలు, వ్యక్తులు యిచ్చిన మెమోరాండంలు పరిశీలిస్తారు.

రాష్ట్రంలోకమీషన్ అధికార కార్యక్రమం యింతవరకు ప్రకటించబడలేదు. శ్రీపణిక్కర్ ఢిల్లీనుండి యిక్కడికి వచ్చేసరికి కార్యక్రమంనిర్ధారపరచబడుతుంది.

ఈ కమీషన్ వివిధవ్యక్తులు, సంస్థలనుండిసాక్ష్యాన్ని తీసుకొనడంలో నగరంలోరోజులు గడిపి రాష్ట్రంలోని మూడు భాషాప్రాంతాలు తెలంగాణ, కర్ణాటక,మరాట్వాడాలలో పర్యటిస్తుంది. ఈకమీషన్ అధ్యక్షుడైన శ్రీఫజలలీ ప్రభుత్వ అతిథిగా లేకవ్యూఅతిథి గృహంలోఉండుండగా కమీషన్‌సభ్యుడు శ్రీకుంజ్రూ పన్నాలాల్‌పేట్టి అతిథిగా ఉంటున్నారు.

[illegible] గృహంలో సమావేశాలు జరుపుతుంది. మొత్తం మూడువారాల రాష్ట్ర పర్యటనలోను ఒక వారంరోజులు నగరంలో గడపగా మిగిలిన రెండు వారాలు జిల్లాల పర్యటనలో గడుపుతుంది. సోమవారంనుండి పని ప్రారంభిస్తుంది.

విమానంలో ధనాన్ని దోచుకున్న సాయుధులు

రంగూన్‌వద్ద సంఘటన

రంగూన్, జూన్ 24

ముగ్గురు సాయుధులు ఒక విమానాన్ని ఒక మైదానంమీద ఆపేట్లుగా పైలట్‌ను భయపెట్టి ఆపింది అందులో గల 150 వేల డాలర్లు విలువగలబర్మా ధనాన్ని దొంగలించి పరారైన వార్త రేడియోద్వారా బ్రాడ్‌కాస్టు చేయబడింది.

రంగూన్ విమానాశ్రయంనుండి ఒక బ్రిటిష్ పైలట్‌గల విమానం బయలుదేరిన 15 నిముషాలకు 3 గురు సాయుధులు పైలట్ కాబిన్‌లోకివచ్చి రంగూన్‌కు వాయవ్యంగా వందమైళ్ళ దూరానగల పొడుపడిన బీబిలో విమానాన్నిదింపమని కోరారు. విమానం అగగానే ఆ విమానంలో క్యాక్ ఫ్యాక్టరీలో జరుపేయడానికి కొనిపోబడుతున్న 14 ధనపు పెట్టెలనుబయటి లాగవలసిందిగా గ్రామస్తుల్ని వారు ఆజ్ఞాపించారు. వీరు యీ పెట్టెలకు కాపాలాగా వచ్చిన 14 మందిని ఏమీ చేయలేదు.

ఈ దోపిడీ జరిగిన తర్వాత మామూలుగా విమానం గమ్యస్థానం వైపు ప్రయాణం చేసింది.

నవ చైనా ప్రభుత్వ ఆర్థికమంత్రి మార్పు

హాంగ్‌కాంగ్, జూన్ 26

సరిగా ఏడాదికూడా కాకుండానే కమ్యూనిస్టు చైనాలో ఆర్థిక శాఖా మంత్రి మారడం సంభవించింది. ఇంతవరకు చైనా ఆర్థికమంత్రిగా పనిచేసిన టాంగ్ సానియా పింగ్‌స్థానే లీసీన్‌ని ఏర్పాటైనట్లు యీ ఉదయం పెకింగ్ రేడియో ప్రకటించింది.

మాజీమంత్రిపై అభియోగాలున్నట్లు యీవార్తలో ఎక్కడా సూచింపబడలేదు.

బదరీనాథ్‌గుళ్లో హరిజన ప్రవేశం

బదరీనాథ్‌కు 12 మంది హరిజనుల ప్రయాణం

పూరి, జూన్ 26

బదరీనాథ్ దేవాలయంలో ప్రవేశించడానికిగాను లోకసభ సభ్యుడు ప్రయాగిలాల్ నాయకత్వాన ఇరువురు స్త్రీలతోకూడిన 12 మంది హరిజనులు బదరీనాథ్‌కు ప్రయాణమయ్యారు.

ఈ సందర్భంలో ఎట్టి సంఘటనా జరుగకుండా చూడడానికి హమోలి నుండి జిల్లా అధికారులు ముందుగానే బదరీనాథ్ వెళ్ళారు.

అనలు యీ బదరీనాథ్ దేవాలయంలో హరిజన ప్రవేశానికి ఇంతకు మునుపెట్టి నిబంధనలూ నిషేధాలూ కూడా లేవు. అయినప్పటికీ హరిజన దేవాలయ ప్రవేశాన్ని ప్రకటించి ధాలంజిగా దేవాలయ ప్రవేశానికి హరిజనులు పూనుకోడం ఇదే ప్రథమం.

వెంకట్రామారెడ్డి మరికొందరి కళ్యాణాలు

హయిద్రాబాద్, జూన్ 26

ఈరోజు ఉదయం కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎ. మల్లికార్జునరావు గారు ప్రత్యేక పత్రికా ప్రతినిధుల సమావేశమునూతన భవనంలో కాపించిరి. ఈ సమావేశమునకు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు కూడ విచ్చేసిరి. ఈ క్రింది విషయములు ప్రిన్సిపాలుగారు స్పష్టముచేసిరి. జూలై ఒక తేదీనుండి కళాశాల పనిచేయగలదు. బోధన ఇంగ్లీషులోనే ఉండును. తెలుగుమహిళలకేగాక, యితర భాషామహిళలకు కూడ సమాన ప్రవేశార్హత కలదు. ఉన్నన్యాసములు బోధనా సామగ్రి, గ్రంథాలయము మొదలగు యేర్పాట్లు పూర్తిఅయినవి. ఆర్ట్సుశాఖలో 60మందికి, సైన్సుశాఖలో 40 మందికి స్థానం కలదు. ప్రత్యేకహాస్టల్ కూడా ఏర్పాటుచేయబడినది. హాస్టల్ ఖర్చులు నెలకు 30-40 రూ. మధ్యనుండును. ఆటస్థలం కూడ అనువుగఉన్నది. బిల్డింగు ప్లానుప్రదర్శింపబడినది. భవనము 3 అంతస్థులు కలిగియుండును. భవనము చతురస్రాకారములో ఉన్నది. అందరికి అందుబాటులోనున్న సి.ఎం. సి.ఎ. రోడులో ఉన్నది. రోడ్డువైపున ప్రవేశద్వారం కలదు. ఈ హాలు నికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వారిచే బహూకరింపబడినది. లైబ్రరి హాలు హాయిదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌చే బహూకరింపబడినది. 15000 పుస్తకములు సేకరింపబడుటకు యేర్పాటు జరిగినది. క్రింది భాగము నిర్మాణము పూర్తిఅయి ప్రస్తుత అవసరములనన్నిటిని తీర్చగలదు. భవనంలో విశాలమైన ఇంగ్లీషు భాషా తరగతి గదులూక ప్రక్కన, జంతుశాస్త్రము, వృక్షశాస్త్రము నేర్పు గదులూక ప్రక్కన, భౌతిక శాస్త్రము, రసాయనిక శాస్త్రపు తరగతిగదులూక ప్రక్కని, ప్రిన్సిపాల్‌గారు, ఆఫీసులకు ఒక ప్రక్కన మంచి లేబరేటరీతో కూడ నిర్మింపబడినది. గవర్నింగ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు, ఉపాధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ప్రిన్సిపాలు శ్రీ కార్జునరావుగారు గుల్బర్గా కాలేజీలో ఉపన్యాసములుగ, ఐదు కాలేజి ప్రిన్సిపాలుగా అనుభవము గడించినవారు మహిళలకు కళాశాల విద్యానవరసములుతీర్చుటయందు, హైదరాబాదు మహిళా విద్యా సంఘము వారికృషి చారితార్థ్యకము కాగలదు.

గోవా స్వాతంత్ర్యోద్యమ దినోత్సవం: అరెస్టులు

పోర్చుగీసు దమననీతిని ఖండిస్తూ భారత ప్రభుత్వం అధిక్షేపణ పత్రం

న్యూఢిల్లీ, జూన్ 26

గోవాలో భారత జాతీయ పతాకాన్ని ఎగరవేసిన నేరానికి జూన్ 18వ తేదీన 60 మంది గోవా భారతీయుల్ని పోర్చుగీసు ప్రభుత్వం అరెస్టు చేసిన సంఘటనపట్ల భారత ప్రభుత్వం తమ ఆక్షేపణను పోర్చుగీసు దౌత్యవేత్తకు అందజేసింది. పోర్చుగీసు ప్రభుత్వం అనుసరిస్తున్న దమననీతిని భారతప్రభుత్వం ఇకపైచూస్తూ ఊరుకోజాలదని చారిత్రకంగా వస్తున్న మార్పులనుగమనించకుండా ప్రాత పంథానే పోర్చుగీసు ప్రభుత్వం అనుసరిస్తే ఏర్పడే ఫలితాలకు పోర్చుగీసు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని భారత ప్రభుత్వం తన ఆక్షేపణ పత్రంలో తెలిపింది.

గోవాలో ప్రజాఉద్యమం 1946 లో ప్రారంభమై నప్పటినుండి జూన్ 18న అరెస్టయినట్లుగా భారీ ఎత్తున అరెస్టులు కావడం ఎన్నడూ జరుగలేదు. జూన్ 18వ విము క్తిదినం జ [illegible] నప్పటికీ గోవా అంతటా భారతజాతీయ పతాకాలు ఎగరవేయబడ్డాయి. బహిరంగ స్థలాల్లో 'క్విట్ గోవా' పోస్టర్లు అంటించబడ్డాయి.

గోవాలో జూన్ 18న స్వాతంత్ర్య పోరాటపు అష్టమ వార్షికోత్సవం జరుపబడింది. అత్యుత్సాహంతో ప్రజలిందు పాల్గొన్నారు. ఆ నాడు అరెస్టయిన 60 మందిలో ఇరువురకు అరెస్టయి పోర్చుగల్‌కు బహిష్కరింపబడిన డా॥ గెయిటాండే సోదరుడు నందగాయిటాండేకూడా ఉన్నాడు.

భారత ప్రభుత్వం పోర్చుగీసు దౌత్యవేత్తకు అందజేసిన అధిక్షేపణ పత్రంలో గోవాలో పోర్చుగీసు అధికారులు దమన నీతితో రాజకీయ స్వేచ్ఛను అణచివేసి ఇండియాతో లీనీకరణను కోరిన గోవా ప్రజలకు తీవ్రమైన కఠిన శిక్షలు విధిస్తున్నట్లు తాము గమనిస్తూనే ఉన్నట్లు పేర్కొనబడింది.

ఈ అధిక్షేపణకు సమాధానమిస్తూ పోర్చుగీసు ప్రభుత్వం గోవాలోపోర్చుగీసు పరిపాలనపట్ల ప్రజలు ప్రతికూలంగా లేరనీ గోవా ప్రజలను శిక్షించడం విషయం పూర్తిగా పోర్చుగీసు ప్రభుత్వ వ్యవహారమేగాని యితరులు కల్పించ కోవలసిందికాదనీ తెలుపబడింది.

దొంగ నాణాల తయారింపు

ముఠా అరెస్టు

ఆదిలాబాద్‌లో

హయిద్రాబాద్, జూన్ 26

అంతర్రాష్ట్రీయ స్థాయిన దొంగ నాణాలను తయారుచేస్తున్న ఒకముఠా [illegible] ఆదిలాబాద్‌లో అరెస్టుచేశారు.

ఈ దొంగనాణాలతయ్యారీ ముఠా దేశంలోని అనేక ప్రాంతాల్లో రూపాయి, అర్ధరూపాయి, పావలా ఇతర చిన్న నాణాలు దొంగతనంగా 5 సంవత్సరాల నుండి తయారుచేస్తున్నది. యుద్ధకాలంలో జపాన్‌వారు ఆయా ప్రాంతాలను ఆక్రమించి అక్కడి కరెన్సీని ముద్రించేందుకు అనువైన పరికరాలతోసహా హాజరయ్యే వద్ద ఉన్న మీరు కూడా చిన్న చిన్న జట్లుగా విడిపోయి అనేక ప్రాంతాల్లో దొంగనాణాల తయ్యారీకి అవసరమగు పరికరాల్తో వ్యవహరిస్తారు. తమ నేరం బయటపడకుండా ఉండేందుకు యీ జట్లు ముఖ్యంగా గ్రామాల్లోపనిచేస్తున్నాయి. గత వారమే ఒకజట్టు ఆదిలాబాద్ వచ్చింది. వారి వ్యాపారం అభివృద్ధి కాకమునుపే పోలీసులుదారిని పట్టారు.

కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వేతనాల కమిటీల నివేదికలు

వారం రోజుల్లో ప్రభుత్వానికి అందింపు

హయిద్రాబాద్, జూన్ 26

వస్త్రపరిశ్రమకు సంబంధించిన వేతనాల కమిటీతప్ప మిగిలిన వేతనాల కమిటీలు ఒక వారం రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తమ నివేదికలు అందజేయగలవని తెలుస్తున్నది. ఆయాకమిటీల అధ్యక్షులు తమ నివేదికలకు తీర్పులుదిద్దుతున్నారు. వస్త్రపరిశ్రమకు సంబంధించిన వేతనాల కమిటీ నివేదిక మాత్రం మరోనెలతర్వాత అందజేయబడగలదు.

యజమానులకు కార్మికులకుసమాన ప్రాతినిధ్యమిచ్చి ప్రభుత్వం వేతనాల వ్యవహారాలను పరిశీలించే నిమిత్తం గత నవంబరులో యీ వేతనాల కమిటీలను నిర్మించింది.

ఈ వేతనాల కమిటీలు దాదాపు 50 వేలమంది వర్కర్లకు సంబంధించిన పరిశ్రమలకుగాను ఏర్పాటుయ్యాయి. ప్రతి వర్కరుకు రు 3నుండి 7 వరకు ఎక్కువ ఇవ్వాలని వేతనాల కమిటీలు సిఫార్సు చేస్తాయని భావించబడుతున్నది.

ప్రస్తుతం వర్కరు బేసిక్ వేతనం రు. 23, కరువుభృతి రు. 26 ఉంటున్నది.

ఇండో చైనా సమస్యకు ప్రాధాన్యం

డా॥ కట్జూ రాక

హైద్రాబాద్, జూన్ 26

కేంద్ర ప్రభుత్వ హోంశాఖా మంత్రి డా॥ కైలాసనాథ కట్జూ జూలై 9 వ తేదీన హైద్రాబాద్ నగరానికి వస్తారు. ఆయన ఇక్కడ ఒక రోజు మాత్రమే ఉండగలరు.

గుంటూరులో జులై 5 న ఆంధ్ర ప్రభుత్వ హైకోర్టు ప్రారంభోత్సవానికై వెళ్ళి తిరిగి ఢిల్లీకి పోతూ డా॥ కట్జూ ఇక్కడ 9 వ తేదీన అగుతారు.

రైలుక్రింద పడి కాలు పోగొట్టుకున్న ముదుసలి

హైదరాబాద్, జూన్ 26

మధిర తాలూకాలోని రామచంద్రాపురం గ్రామ కాపురస్తుడు నాగయ్య (67) అనునాతడు గుండ్రాతి మడుగు స్టేషన్‌లో రైలెక్కబోతూ కాలు జారి రైలుక్రింద పడ్డాడు. ఫలితంగా అతని ఎడమకాలు నుజ్జునుజ్జయింది. అదేరైలులో అతనిని [illegible] ఫీవర్ డా॥ ఎన్. రామారావు ఆయన [illegible]

భారంగా బాద్, శిక్షా పూర్తి

స్థానికంగా ఉన్న ప్రముఖ కిరాణా వర్తకుడు రహబుతుల్లా నిన్న విషము పుచ్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన మరణవాఙ్మూలంలో నాతడు తనకు అప్పులు పెరిగిపోయినందున అప్పులవారి బాధ పడజాలక జీవితాన్ని బాలిస్తున్నానని రహీముతుల్లా తెలిపాడు.

పోర్చుగీసు ప్రభుత్వసమాధానాన్ని భారతప్రభుత్వం త్రోసిపుచ్చింది. ఒక చెంప జాతీయవాదులను లీనీకరణవాదులను అణచివేస్తూ వార్తలపై సెన్సార్ విప్పి అమలు జరుపుతూ, భావస్వాతంత్ర్యాలను అరికడుతూ సభల్ని నిషేధిస్తున్న పోర్చుగీసు ప్రభుత్వం మరోవంక తమ పరిపాలనపట్ల ప్రజలలో ప్రాతికూల్యం లేదని చెపుతుంటే ఇంకా ఆ విషయాన్ని వేరుగా వ్యాఖ్యానించ నక్కరలేదని భారత ప్రభుత్వం భావిస్తున్నది. ఇండియాతో లీనీకరణ జరగాలని తమ అభిప్రాయాలు ధైర్యంగా బహిరంగంగా చెప్పడమే మహానేరమై దమన శిక్షలకు పాత్రుడగుతున్న గోవాప్రజల వాంఛితాన్ని గుర్తెరిగి పోర్చుగీసు ప్రభుత్వం ఇకనైనా ప్రవర్తిస్తుందని భారత ప్రభుత్వం ఆశిస్తున్నది.

చైనావెడుతూ బర్మా ప్రధానితో కూడా ఆసియా సమస్యలపై చౌ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 26

భారత ప్రధాని నెహ్రూ, చైనా ప్రధాని చౌ ఎన్ లైల మధ్య ఆసియా రాజ్యాల సహకారాన్ని గురించి ప్రధానంగా ఇండోచైనా సమస్యను గురించి నేడు చర్చలు జరిగాయి. ఉదయం 2 గంటలు, తిరిగి సాయింత్రం 2 గంటల చర్చలలో ఆసియా అగ్రనాయకుల సంప్రదింపులు మొత్తం 8 గంటలు నడిచి యీ వేళతో పూర్తి అయినట్లే.

ఆసియా రాజ్యాల సమస్యలను గురించి నేడు నెహ్రూ, చౌ ఎన్ లైల సంభాషణలు చాలా విపులంగా జరిగాయి. రేపు యీ చర్చలను గురించి కమ్యూనిక్ వెలువడుతుంది. కాని అందులో నిర్ధారిత నిర్ణయాలు ఏమీ ఉండకపోవచ్చు. ముఖ్యంగా ఇండోచైనా యుద్ధవిరమణ సమస్య చర్చించబడింది. యుద్ధవిరమణ పరిశీలనసంఘాధ్యక్షతకు ఇండియాను సూచిస్తున్నారు గనుక ఆ సంఘఅధికారాలు ముగ్గురు సభ్యుల [illegible] వ్యవహారాలపై సాగిన యీ చర్చలు ప్రధానమైనవిగా పరిగణింపబడుతున్నాయి. ప్రపంచ రాజకీయాలదని ఇరువురు ప్రధానులూ ఏకాభిప్రాయంతో ఉన్నారు. వివిధ సమస్యలపై ఆసియారాజ్యాల సహకారాన్ని గురించిన చర్చలు ఇరువురిమధ్య జరిగినప్పటికీ తదనుబంధంగా ముందడుగు వేయడానికి ఇతర ఆసియా రాజ్యాల అంగీకారంకూడా లభించవేసుకోవలసి ఉంది. అందువల్ల చౌ ఎన్-లై చైనా వెళ్ళుతూ బర్మా ప్రధానితో కూడా యీ ఆసియా రాజ్యాల సహకారం విషయమై చర్చిస్తాడు. ఇండియా జిటెట్ పడంబడిక ప్రీ అంబుల్ ప్రాతిపదికమీదనే అన్ని ఆసియా రాజ్యాల మధ్య సహకారం లభించగలదని భావించబడుతున్నది. ఇందులో ఏకీభావమే అవసరంగాని ఒక పడంబడిక పదుర్చుకోడం అక్కరలేదని కూడా భావించబడుతున్నది.

చైనాప్రధాని చౌ ఎన్ లై సోమవారం ఉదయం బయలుదేరి వెళ్ళిపోతాడు. నెహ్రూకూడా ఆనాడేబయలుదేరి నిమ్లా వెళ్ళి అక్కడ రేపు తేదీవరకు ఉంటారు. రేపిక ఇరుప్రధానుల మధ్య చర్చ లేమీ జరుగవు.

నేడు చౌ ఎన్ లై నగరంలో చారిత్రక స్థలాలను కాందిశీక కాలనీలను సందర్శించాడు. కాందిశీకసమస్యా పరిష్కారంపట్ల భారత ప్రభుత్వ కృషి ఎలాఉన్నదీ ఆతడు శ్రద్ధతో గమనించాడు. ఇంతవరకూ ఎక్కడం కష్టమనుకుంటున్న కుతుబ్ మీనార్ ఆఖరి అంతస్తునుకూడా నేడు చౌ ఎన్ లై ఎక్కాడు. ఈతని వయస్సు 56. నేడాతడు ఉప రాష్ట్రపతి, ప్రధాని, చైనారాయబారితోకూడి రాష్ట్రపతి ఇంట విందునుడిచాడు. సాయింత్రం చర్చలు ముగిసిన పిమ్మట ఆతడు ఉప రాష్ట్రపతి బసలో అల్పాహార విందు తీసుకున్నాడు.

ఈరాత్రి కళ్ళుల పండువుగా అలంకరింపబడిన చైనా రాయబార కార్యాలయంలో చౌ ఎన్ లై గౌరవార్థం చైనా రాయబారవర్గం విందు జరిపింది. ఇరుప్రధానులప్రోత్సాహంగా విందు సమయంలో ఎల్లరితోనూ మెలిగారు. మంత్రులు, డిప్లోమాట్లు, సీనియర్ మిలటరీ, సివిల్ అధికారులు, పురప్రముఖులు దీనికి హాజరయ్యారు.

బర్మాప్రధాని యూను జూన్ 28న చౌ ఎన్ లైను రంగూన్ రావలిందిగా ఆహ్వానించాడు. కాగా ఆయన 28 సాయింత్రం, రాత్రి రంగూన్‌లో గడిపి 29న పెకింగ్ వెళ్ళుతాడు.

కలకత్తాలో లాఠీఛార్జి

కలకత్తా, జూన్ 26

కలకత్తాలో [illegible] క్లబ్, తూర్పు బెంగాల్ క్లబ్బులమధ్య జరిగిన ఫుట్ బాల్ పోటీ సందర్భాన్ని జోరబడుతున్నప్పుడు అటకాయించిన సందర్భంలో జరిగిన సంఘర్షణవల్ల నేడు ముగ్గురు డిప్యూటీ కమీషనర్లతో పాటు 15 మంది పోలీసులు గాయపడ్డారు. ఈ పోటీలో మోహన్ బాగన్ క్లబ్ గెలిచింది.

ప్రజలు పోలీసు దళంపై రాళ్ళు రువ్విన ఫలితంగా గుర్రపు దళానికి చెందిన 10 గుర్రాలుకూడా గాయపడ్డాయి. చివరకు పోలీసులు గుంపును చెదరగొట్టడానికి లాఠీఛార్జి జరిపారు.

అటు మాడడానికి టికెట్లను బ్లాక్ మార్కెట్ ధరలకు అమ్ముతున్న 13 మందినిపోలీసులుఅరెస్టు చేశారుకూడా.

కాలువనీటి తగాదా పరిష్కార యత్న వైఫల్యం

న్యూఢిల్లీ, జూన్ 26

ఇండో పాకిస్థాన్ కాలువనీటి తగాదా పరిష్కారానికి ప్రపంచ బ్యాంకువారు ప్రతిపాదించిన సూచనలను పాకిస్థాన్ ప్రభుత్వం త్రోసివేయడంతో రాజ్యాలమధ్య వివాదాల పరిష్కారానికిగాను ఒక అంతర్జాతీయ సంస్థ సహకారయుతంగా కావించిన ప్రయత్నాలు విఫలీకృతమయ్యాయి.

ఈ కాలువనీటి తగాదాను పరిష్కరించే నిమిత్తం ఇరువర్గాలకు అంగీకార యోగ్యమగు పద్ధతిని ఆలోచించేందుకు సింధునదీ మైదాన ప్రాంతంలో పనిచేస్తున్న భారత పాకిస్థాన్ దేశాల ఇంజనీర్లు వారికి సాయపడిన ప్రపంచబ్యాంకు ప్రాతినిధ్యం వహించిన ఇంజనీర్లు 1952 నుండి ఇటీవలి వరకు ఢిల్లీ, కరాచీ, వాషింగ్టన్‌లలో సమావేశ మయ్యారు. చివరకు ప్రపంచబ్యాంకు ప్రతినిధి ఫిబ్రవరి 5 వ తేదీన కాలువనీటి తగాదా పరిష్కారానికి యీ క్రింది సూచనలతో ప్రతిపాదన కావించారు:

(1) సింధు, జీలం, చీనాబ్ నదులు (పశ్చిమ నదులు) లోని నీరు పూర్తిగా పాకిస్థాన్‌కే ఉపయోగ పడుతుంది. కొంత భాగం మాత్రం కాశ్మీర్‌కు ఉపయుక్త మౌతుంది.

(2) రావి, బీస్, సట్లెజ్ నదుల (తూర్పునదులు) లోని నీరు కొంత నిర్దారిత సంధి సమయంలో తప్ప పూర్తిగా ఇండియాకే ఉపయోగ పడుతుంది. సంధికాలం 5 సంవత్సరాలు.

అగ్నేయాశియా గూర్చి అంగ్లో అమెరికన్ చర్చలు

వాషింగ్టన్, జూన్ 26

నేడు రోజంతా చర్చిల్, ఐసెన్‌హోవర్లమధ్య నడిచిన సంప్రదింపులన్నీ ఆగ్నేయాశియా వ్యవహారాలపైనే సాగినట్లు వైట్‌హౌస్ ప్రకటించింది.

ఈ ఉదయం చర్చలు స్టేట్‌డిపార్టుమెంటులో ఆంధోనీ ఈడెన్, జాన్‌ఫాస్టర్ డల్లెస్‌లమధ్యనడిచాయి. సాయింత్రము వీరి చర్చల్లో చర్చిల్, ఐసెన్‌హోవర్లుకూడా కలిశారు.

అమెరికా బ్రిటన్‌ల మధ్య ఆటంశక్తి వినియోగానికి సంబంధించిన సమాచారాల తెలివిడిని గురించికూడా చర్చలు జరిగాయి. అమెరికా అణుశక్తి కమీషన్ అధ్యక్షుడు లూయిస్ స్ట్రాస్, బ్రిటిషు ప్రతినిధి లార్డ్ చేస్వెల్‌తో ఈ విషయము చర్చించారు.

రాయచూర్‌లో కళ్యాణాల

ఏర్పాటు నకై తీవ్ర కృషి

హైద్రాబాద్, జూన్ 26

ప్రజానాయకుల కృషి ఫలితంగా రాయచూర్ జిల్లాలో త్వరలోనే ఆర్ట్సు కామర్స్ కళాశాల ఏర్పాటు కానున్నదని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ప్రజా నాయకులు సమాజహితైషులు కలిసి జిల్లాలో కాలేజి స్థాపనకుగాను నిధి ప్రోగుచేస్తున్నారు. త్వరలోనే దీనికొక ట్రస్టు ఏర్పాటు చేయబడుతుంది.

వగరు రూపంలోను భవనరూపంలోను ఇప్పటికి దాదాపు 2 లక్షలు వసూలైంది.

వెనుకబడిన తరగతుల విద్యార్థులు

సాంకేతిక కళాశాలలలో 25 శతి సీట్లు కేటాయించాలని అభ్యర్థన

హైద్రాబాద్, జూన్ 26

హైద్రాబాద్ ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులైన శ్రీయుతులు బొజ్జం నర్సింహులు. శ్రీమతి సామ్రాజ్యలక్ష్మి కొండా లక్ష్మన్, సి. శ్రీరాములు, గారలు నేడు ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావు గారిని కలుసుకొని సాంకేతిక కళాశాలలలో 25 శతి వరకు సీట్లను వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కేటాయించాలని అభ్యర్థించారు.

ముఖ్యమంత్రి వారి మెమోరాండంను స్వీకరించి వారు చెప్పినది సావధానంగా విని ఈ విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందన్నారట.

కావలెను

సర్వప్రజామోదమును బడసిన మా యొక్క "డెయిలీ ప్రీమియంస్లాను" ను హైద్రాబాదు రాష్ట్రములోని అన్ని జిల్లాలయందును, ప్రతియింటా నిర్వహించేటట్లు ప్రచారానికి ఏజంట్లు, ఆర్గనైజర్లు కావలెను. ఎక్కడ తల్లిదండ్రులు సజీవులై యున్నారో ఏ తల్లిదండ్రులు తమ కుటుంబ బాధ్యతల విషయమున జాగరూకులై యున్నారో ఎవరు తమ పిల్లల చదువులకు గాని, వివాహములకుగాని సదుపాయములు కల్పించనున్నారో వారు ఈ సులభమైన ఇన్స్యూరెన్సు ప్లానుద్వారా ప్రతిదినము నాలుగు ఆణాలు లేక [illegible] చేర్చినచో అది ఒక సుందరమైన నిధిగా తయారగును. గట్టికృషి చేయువారికి నమ్మకమైన ఆదాయము గ్యారంటీచేయబడును. వీలయినంత స్వల్పకాలములో జీతగాళ్లకు ప్రమోషన్ నియమము కూడా కలిగించబడును. ఈ కంపెనీ తాలూకు అనుభవజ్ఞులైన ఉద్యోగులచే ఉచితముగా కార్యనిర్వహణ శిక్షణ కూడా ఇవ్వబడును.

ది ట్రస్టు ఆఫ్ ఇండియా అస్యూరెన్సు కం. లిమిటెడ్
5-8-54 స్టేషన్‌రోడ్ నాంపల్లి,
హైద్రాబాదు-(దక్కన్)

N. C. Z.
స్ప్రే ప్రోసెస్
స్కిమ్ మిల్క్
పౌడర్

శ్రేష్ఠతకు, మంచి ప్యాకింగుకు మిక్కిలి ప్రసిద్ధి, ప్రజాదరణ గాంచిన పాలనుండ. అందరు దగు సుతిదారుల ద్వారా ధారాళంగా, సక్రమంగా లభిస్తుంది. అతి సరసమైన ధరలకు అమ్మబడుతున్నది.

ఉత్పత్తిచేసేవారు:
నేషనల్ కోఆపరేటివ్ జూవెల్ వర్ కూప్ సెంట్రల్ ఆమ్‌స్టర్‌డామ్ (హాలెండ్

70 ఫాక్టరీలను కంట్రోలుచేస్తూ పాలనుండి తయారయ్యే వస్తువులను సంవత్సరమునకు 88,840 టన్నుల చొప్పున ఉత్పత్తి చేసే ప్రభుత్వండమైన సహకారసంస్థ.

ఇండియాలో సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
టి.టి.కృష్ణమాచారి అండ్ కో
మద్రాసు, బొంబాయి,
కలకత్తా, ఢిల్లీ.

గోలకొండ పత్రిక

జయ సం॥ జ్యేష్ఠ॥ బ॥ ౧౨ ఆదివారం

ఇండో చైనా సమస్య

దూరప్రాచ్య సమస్యల పరిశీలన, ముఖ్యంగా కొరియా, ఇండోచైనా సమస్యలకు పరిష్కారాన్ని సాధించుటకై జెనీవా సమావేశం ఏర్పరచ బడినది. అక్కడ సంప్రదింపులు ప్రారంభించబడి రెండుమాసాలు అయినవి. ప్రస్తుతం ఉద్భవస్థితిలోఉన్న ఇండోచైనా సమస్యపై చర్చలు మధ్యలో విఫలమయ్యే ప్రమాదం కనపడినా తిరిగి పరిష్కారావకాశాలు కాన్పిస్తున్నవి. ఫ్రాన్సులో పూర్వ మంత్రివర్గం మారిపోయి కొత్త పాలకవర్గం అధికారంలోకి వచ్చినది.

ఫ్రాన్సు నూతన ప్రధాని మెండెస్ ఫ్రాన్సు ఒక నెలలో శాంతిస్థాపనకై దీక్ష బూనాడు. ఇండోచైనాలో శాంతి స్థాపన మాసంలోగా సాధ్యంకాని పక్షంలో జులై 20 వ తేదీన రాజీనామా ఇవ్వగలనని ప్రకటించాడు. అప్పుడు అధికారంలోనికివచ్చే నూతన ప్రభుత్వం ఇండోచైనా సమస్యను యుద్ధంద్వారా పరిష్కరించడానికే నిశ్చయిస్తే అందు అమెరికా జోక్యం లేక నాయకత్వం తప్పనిదయి ఆ యుద్ధం తీవ్ర పరిణామాలకు దారితీయగలదని తలచవచ్చును. ఇండోచైనాలో యుద్ధ పరిస్థితి ఫ్రెంచివారికిమాత్రమే కాక దూరప్రాచ్యంలో శాంతినికోరేవారందరికీ ఆందోళన కరంగానే ఉన్నది.

చైనా ప్రధాని చౌ ఎన్ లై ఢిల్లీకి వచ్చేముందు ఫ్రెంచి ప్రధానితో ఇండోచైనానుగూర్చి సంప్రదించి రావడంవల్ల నెహ్రూ చౌ ఎన్ లై సమావేశానికి అత్యంత ప్రాధాన్యము ఏర్పడుతున్నది. చౌ ఎన్ లైకు ఇండోచైనాపై ఫ్రాన్సు ఎంతవరకు ముందుకు రాగలదో మెండెస్ ఫ్రాన్సు విశదీకరించాడు. వీరి సంప్రదింపుల వివరాలు బయటికి పొక్కకపోయినా బ్రిటన్, భారతదేశముల కృషివల్ల ఉభయవర్గాలు కొంత ముందుకు వచ్చినవని స్పష్టమైనది.

లావోస్, కంబోడియాల విషయమై కమ్యూనిస్టులు ఎట్టి ప్రమేయం పెట్టుకొనకుండా ఉండటానికి అంగీకరించారు. ఫ్రాన్సు అక్కడి విప్లవకారులు రాజకీయపక్షాలుగా ఏర్పడి వ్యవహరించడానికి అంగీకరిస్తున్నది. వీరినుండి ఆ ప్రభుత్వాలు ఆయుధాలను స్వీకరించడం, రాజకీయపక్షాలుగా పార్లమెంటరీ రంగంలో తిరుగుబాటుదారులు ప్రవేశించడం ఏమంత క్లిష్టమైన సమస్య కాజాలదు.

ఇక క్లిష్టమైన వియత్‌నామ్ సమస్యా పరిష్కారానికి ప్రస్తుతం విభజనే గత్యంతరంగా కాన్పిస్తున్నది. ఈ విభజనకు గూడా ఫ్రాన్సు సుముఖంగానే ఉన్నది. నేడు వియత్‌నామ్ ఉత్తరభాగం చాలావరకు వియత్‌మిన్‌ల చేతుల్లో ఉండటంవల్ల అది వారి ఆక్రమణ క్రిందికి రాగలదు. వియత్‌నామ్ కొంత భాగం పోవడం ఫ్రాన్సుకు నష్టకరమైనా లావోస్ కంబోడియాల విషయమై లభించిన పరిష్కారంతో ఫ్రెంచి ప్రభుత్వం ఈ నష్టానికి అంగీకరించడానికి సంతృప్తి పడడానికి మార్గం ఏర్పడుతున్నది. లేనిచో విదేశాల సైనికబలముల సహాయముతో యుద్ధాన్ని కొనసాగించడంకన్నా ఫ్రాన్సుకు గత్యంతరం లేదు. ఈ విధంగా క్లిష్టంగా ఉన్న ఇండోచైనా సమస్య పరిష్కారానికి అవకాశాలు కాన్పిస్తున్నవి.

ఇండోచైనాలో యుద్ధం విరమింపబడి రాజకీయ సమస్యలు పరిష్కరించుకొనవలెనని ఫ్రాన్సు మరియు కమ్యూనిస్టువర్గాలు అంగీకరించినవి. మొదలు కమ్యూనిస్టులు సైనిక మరియు రాజకీయ సమస్యలు ఒకేతడవ పరిష్కారం కావలెనని పట్టుపట్టిఉండిరి. కాని వారుగూడా ముందుకువస్తున్నారు. కొరియా వలెనే వియత్‌నామ్ విభజనగూడా తప్పనిసరి అయిన దానితోపాటు దాని లీనీకరణ సమస్యను పరిష్కరింపవలసి ఉండును. ఇట్టి విభజనలు సమస్యల శాశ్వత పరిష్కారానికి దోహద మివ్వజాలవు.

ఇండోచైనాలో యుద్ధవిరమణకై భారతదేశం ఆసక్తి చూపుతున్నది. చైనా మరియు ఫ్రాన్సులకు ఇది ఒక అంగీకారానికి రావడంలో తోడ్పడగలదు. ఢిల్లీలో జరుగుతున్న చౌ ఎన్ లై నెహ్రూ సంప్రదింపులు ఇండోచైనాలో యుద్ధ విరమణ, దూరప్రాచ్యంలో శాంతి పరిపోషణకై నిస్సందేహంగా తోడ్పడగలవు. ఫ్రాన్సు ఈ సమస్యా పరిష్కారంలో ఆధికారికంగా కమ్యూనిస్టు చైనాను గుర్తించడము సముచితం కాగలదు. అప్పుడు ఫ్రాన్సుకు ఈ విషయమై ఎలాటి ఆక్షేపణగూడా ఉండదని తలచవచ్చును. ఇండోచైనా సమస్య యొక్క పరిష్కారాలు పూర్వంకన్నా నేడు అధికమవడం సంతోషకరమైనది. ఆసియాప్రజలు దూరప్రాచ్యంలో శాంతిని కాంక్షిస్తున్నారు. తమ అభివృద్ధికి దూరప్రాచ్యంలో శాంతి పరిపోషణ అవసరమని పాశ్చాత్యరాజ్యాలకు నొక్కి చెప్పుచున్నారు. అంతర్జాతీయ రంగంలో ఆసియా వాద బలాన్ని పూరించుకొనుచుండటం గమనార్హమైనది.

ఫ్రెంచిప్రధాని ఇండోచైనా సమస్యాపరిష్కారానికై ముందుకు వస్తున్నాడు. కమ్యూనిస్టులుగూడా అదేవిధంగా ముందుకు రాగలరనడంలో సందేహంలేదు. ఉభయపక్షాలు స్వార్థంకన్నా దూరప్రాచ్యంలో శాంతిని కాంక్షింపవలెను. ఫ్రాన్సు ఇండోచైనా విషయంలోమాత్రమే కాక తన ఇతర సమస్యల పరిష్కారానికి ముందుకు రావలెను.

హత్యకు దారితీసిన ప్రేమ సంఘటన

కొప్పల్, జూన్ 23

గంగావతి తాలూకా లక్కమాపూర్ గ్రామ శివార్లలో ఒక కాలువ వద్ద మానవ అస్థిపంజరం, దుస్తులు కనబడ పోలీసులు అనుమానించి దర్యాప్తు చేశారు.

లక్కమాపూర్ గ్రామోద్యోగి ఈ విషయాన్ని కనగిరి సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ పుల్లారెడ్డికి తెలియచేయగా అతడు వెంటనే అక్కడికివెళ్ళి దర్యాప్తు ప్రారంభించాడు. ఈ లోగా ఆ గ్రామంలోని కొందరు వ్యక్తులువచ్చి దర్యాప్తు విరమిస్తే రు. 50000 లంచం ఇవ్వడానికి ఆశచూపారు. కాని అతడు మరింత అనుమానించి దర్యాప్తు సాగించి ప్రేమవిషయంలో కూసీచేసిన సన్నభరామప్ప అనేవానిని అరెస్టుచేశాడు.

పోలీసులకథనంప్రకారంలక్కమాపురానికి చెందిన హనుమన్న అనే యువతి ఇరువురు వ్యక్తులచే ప్రేమించబడింది. అందు మొదటి ప్రేమికుడైన సన్నభరామప్పతో ఆ కాలుగు సంవత్సరాలుగా భార్యగా ఉంటున్నది. రెండవప్రేమికుడు రామప్ప, ఈమెతో గత ఆరుమాసాలుగా అక్రమ ప్రేమ సంబంధాన్ని పెంపొందించుకొన్నాడు. మొదటి ప్రేమికుడు ఈ విషయం తెలుసుకొని అతనిని అంతమొందించ నిశ్చయించుకొన్నాడు.

ఒకరోజునహనుమవ్వఇంటిలో ఉండగా ఆమె క్రొత్త ప్రేమికుడు వచ్చాడు. కాని ఆమె పూర్వపు ప్రేమికుడు వీరిని కనిపెడుతూ ఉన్నాడు. కొంతసేపు అయినతర్వాత ఆమె కొన్ని దుస్తులతో కాలువవద్దకు వెళ్ళింది. రామప్పగూడ ఆమెతో వెళ్ళాడు. అప్పుడు పూర్వ ప్రేమికుడు దాగిన చోటునుండి గొడ్డలితో బయటకు వచ్చాడు. కాలువవద్ద ఇతడు ఒక పొదమరగున ఉండి వారి ప్రేమకలాపాలు తిలకించాడు. చివరకు రామప్ప తిరిగి వెళ్ళిపోతుండగా సన్నభరామప్ప అతని వెనుకగా వచ్చి గొడ్డలితో అనేకసార్లు అతనిపై కొట్టాడు. రామప్ప వెంటనే పడిపోయాడు. కాని క్రోధోద్రిక్తుడైయున్న ఈ ప్రేమికుడు ఇంతటితో సంతృప్తిపడలేదు. అతని మెడను కాళ్ళతో త్రొక్కి వెంటనే చంపివేశాడు.

సన్నభరామప్పపై గంగావతి మున్సబు మేజిస్ట్రేటు ముందు కేసు పెట్టబడింది: ఎ. ఎన్. ఎస్

కార్మికుల జీవన వ్యయం పెంపు

న్యూఢిల్లీ, జూన్ 26

ఇండియాలో 14 ప్రధాన పారిశ్రామిక కేంద్రాలలో కార్మికుల జీవన వ్యయ ప్రమాణం పెరిగింది. అస్సాం, బీహార్, భోపాల్, కూర్గు, మధ్య భారత్, మధ్య ప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ లలోని ఈ ప్రధాన పారిశ్రామిక కేంద్రాలలో కార్మికుల జీవనవ్యయ ప్రమాణాన్ని గురించి లేబర్ బ్యూరో సేకరించిన సమాచారాన్ని బట్టి ఈ సంగతి తేలింది. ఈ సందర్భంలో ఈ లెక్కకు ప్రాతిపదిక 1944=100. వంటచెరకు, దీపాల ఖర్చులు నాలుగు పాయింట్లు పెరిగినా చిల్లర ఖర్చులలో ఒక పాయింటు తగ్గింది గోధుమపిండి తగ్గడం వల్ల ఆహార పదార్థాల వ్యయంలో ఒక పాయింటు తగ్గింది.

హైద్రాబాదు రాష్ట్ర కేంద్ర పెరిక జన సంఘము

హైద్రాబాద్, జూన్ 26

'డి. 16-6-54 బుధవారం రాత్రి 9 గంటలకు శ్రీ వి. పాపయ్య గారి గృహమునందు హైద్రాబాద రాష్ట్ర కేంద్ర పెరిక జన సంఘ సమావేశము శ్రీ వి. పాపయ్యగారి అధ్యక్షతన జరిగి యీ క్రింది నిర్ణయము చేయనైనది.

1. హైద్రాబాద రాష్ట్ర కేంద్ర పెరిక జన మహాసభ జులై 25,26 శని,ఆదివారములలో వరంగల్ పట్టణములో జరుపుటకు నిర్ణయించనైనది.

2. మహాసభ ప్రారంభోత్సవము చేయడానికి గౌ॥ శ్రీ యం. చెన్నారెడ్డి ప్లానింగ్ సప్లయి శాఖా మంత్రి గారిని పిలుచుటకు నిర్ణయించనైనది.

3 మహాసభ అధ్యక్షత వహించుటకు అఖిల భారత పెరిక జన సంఘ అధ్యక్షులు మంత్రిగు సూచీ చేసారాయి శాఖ మంత్రియైన శ్రీ కొత్తపేటకట స్వామి నాయుడుగారిని పిలుచుటకు నిర్ణయించనైనది.

పశువైద్య శాఖ కార్యకలాపాలు

హైద్రాబాద్, జూన్ 26

రిండర్‌పెస్టు, హెమోరాజిక్ సెప్టికేమియా మొదలైన కాలు, నోరు వగైరాలకు వచ్చే అంటు వ్యాధులతో పశువైద్యశాఖ కార్యనిర్వాహక సిబ్బంది అతిత్వరితంగా సమర్థవంతంగా పోరాడింది. పై అంటు వ్యాధులను నిరోధించడానికి, రోగ వ్యాప్తి నరికట్టడానికి రోగం వ్యాపియందున్న ప్రాంతాలలో 23,809 పశువులకు తదితర ప్రాంతాలలో 65,501 పశువులకు ఇనాక్యులేషన్లు ఇవ్వబడినవి.

అనేక వెటర్నరీ ఆసుపత్రులలో 2,723 అంటువ్యాధులు, 57,491 తదితర రోగాలనే బాధపడుతూ ఉండిన పశువులు నయంచేయబడినవి. రోగ లక్షణాల పరిశీలనకుగాను సూక్ష్మదర్శిని పరీక్షకోసం 503 నమూనాలు పంపించబడినవి.

కార్యనిర్వాహక సిబ్బంది, అసిస్టెంటు వెటర్నరీ సర్జన్లు, దవాఖానాలకు ఇన్‌చార్జీలుగా ఉంటున్న వారు 6,030 గిత్తలకు బిత్తులు కొట్టినారు. తక్కు రకానికి చెందిన గిత్తలను వేరు పరచి స్థానిక పశుసంతతిని అభివృద్ధి పరచడానికి ఈ పద్ధతి అమలు పరచబడింది. హైద్రాబాదులో జిల్లాల్లోను మూడు ముఖ్యమైన గ్రామాల్లో కృత్రిమ ఇన్‌సెమినేషన్ సెంటర్లో 94 పశువులకు కృత్రిమంగా బిత్తులు కొట్టడమైనది.

నిజాం సాగర్ డెవలప్‌మెంటు ప్రాంతంలో 5,638 పొన్ల గుల్ల పురుగులు విధ్వంసం చేయబడినవి. ఈపురుగులు పశువులలోలీవర్ రోగాలు కలుగడానికి ముఖ్యకారణం. సుమారు 3,138 చదరపు మైళ్ళ ప్రాంతంలో కాపర్ సల్ఫేటు చల్లబడటమే కాక లీవర్ వ్యాధిగ్రస్తమై పోయిన 6,483 పశువులు బాగుచేయబడినవి.

మొత్తం 2,125 పక్షులు రాని ఫోట్ రోగంనించి, 954 కాళ్ళ రోగం నించి రక్షింపబడినవి. 7 పోల్ట్రీ యూనిట్లలో ఉత్పత్తిచేయబడిన గుడ్లసంఖ్య 2,342. వీటి విలువ 18-6-0లు.

[illegible] నెలలో హిమాయత్ సాగర్, కరీంనగర్, ఉద్గీర్, హింగోలీ క్యాటిల్ బ్రీడింగ్ సరియు పైరీ ఫారములు 44,672 1/2 పౌన్లపాలు, పౌరంగా బాదు గేదెల బ్రీడింగ్ ఫారం 10,507 పౌ. గేదెపాలు ఉత్పత్తిచేసినవి. పాలు, పాలచేత తయారు చేయబడిన ఇతర పదార్థాల వల్ల రూ. 9,795-0-1లు వచ్చినది.

రైల్వే ఇంజన్ల కొనుగోలు

పశ్చిమ జర్మనీనుండి

కొత్తఢిల్లీ, జూన్ 26

పశ్చిమజర్మనీలో ఎనిమిది చిన్న బండి రైలు ఇంజన్లకోసం భారతప్రభుత్వం ఇటీవల ఆర్డరుఇచ్చింది. ఒక్కొక్క ఇంజను 16500 పౌన్లు ఖరీదు చేస్తుందనీ, ఈ ఇంజన్లువచ్చేసంవత్సరం ఫిబ్రవరి ఏప్రిల్ నెలల మధ్యలో ఇండియాకు బట్వాడాకాగలవనీ తెలుసున్నది.

భారతప్రభుత్వం లోగడ జపాను పశ్చిమజర్మనీ, ఆస్ట్రియా ఇటలీలలో 500 ఇంజన్లకోసం ఆర్డరు ఇచ్చివుంది.

ఈ ఇంజన్లు ఆగస్టునెలనుంచీ 1955 సంవత్సరాంతంలోపల ఇండియాకుదిగుమతిఅవుతాయి.

పశ్చిమజర్మనీనుంచివచ్చే చిన్నబండి ఇంజన్లు ఎనిమిదింటిలోనూ అయిదు ఉత్తర రైల్వేకూ, తక్కిన మూడు సెంట్రలు రైల్వేకూ సప్లయిచేయబడుతాయి.

పల్లికోవర్కు మంత్రి డా॥ జి.యస్. మేల్‌కోటే జూన్ 28 వ తేదీ సాయంత్రం 6 గం॥లకు మొకరం జాహీ రోడ్డులో ఇండో-సోవియట్ సాంస్కృతిక సమితివారి పక్షమంది రానికి ప్రారంభోత్సవంచేస్తారు. యీ సందర్భంలో ఎన్టర్‌టైన్ గ్రౌండ్సులో ఒక సమావేశం జరుగుతుంది. తర్వాత ఫిల్ము ప్రదర్శనం ఉంటుంది.

వెనుకబడిన తరగతుల

యువకులు విద్యార్థులనమావేశం రేపటి ఉదయం 10 గంటలకు సుల్తాన్‌బజార్‌లోని నేషనల్ యూనియన్ ఆఫ్ స్టూడెంట్సు కార్యాలయంలో జరుగుతుంది.

ఇండియా పట్ల అమెరికా ఆసక్తి

(6)

ఇండియా విదేశవిధానపు లక్ష్యాలుతదితర స్వతంత్రదేశవిధాల విదేశానపు లక్ష్యాలవంటివే. ప్రజలందరకూ సమానావకాశాలుండాలనీ, సమాన సమానస్వాతంత్ర్యం ఉండాలనీ, సమానంగా న్యాయంచేకూరాలనీ, ఇండియా విశ్వసిస్తున్నది. ప్రాథమిక సమస్యల పరిష్కారానికై ఐక్యరాజ్యసమితిలో జరిగే అనేకమయిన చర్చల సందర్భంలో స్వతంత్రదేశాలవైఖరివిధంగానే తన మొగ్గును ఇండియా విస్పష్టంగానూచించింది.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తన దేశపు విధానాన్నిగురించి 1951 లో అమెరికా ప్రజలకు ఇలా స్పష్టపరచినది.

ఈ విధానం ఐక్యరాజ్య సమితికి, స్వతంత్రదేశాలకు అనుకూలమయినది. మాదేశపు సరిహద్దుల లోపలనుంచిగాని బయటనుంచిగాని మా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలపైన జరిగే దురాక్రమణనుండి మతప్రమేయంలేని రాజ్యాంగచట్టబద్ధమయిన మా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవాలని మేము వాంఛిస్తున్నాం మేమున్న పరిస్థితులలో మమ్మల్ని "తటస్థవాదులు" అనటం చాలాదారుణముగా వుంది. మాకు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వముంది. స్వాతంత్ర్యము విషయంలోను, సమానత్వం విషయంలోను, క్రమబద్ధమయిన న్యాయం విషయములోను, ప్రపంచశాంతి విషయములోను మేము మీపక్షానఉన్నాం. యిటీవలజరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీసమావేశాల సందర్భంలో మొత్తం 51 సార్లలోను 38 సార్లు మీతోబాటే ఓటుచేశాం. 11 సార్లు యెన్నికల్లో పాల్గొనలేదు. రెండు సార్లు మాత్రం మీతో విరోధఓటుచేశాం.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలననుభవిస్తున్న తదితర దేశాలతో సరిసమాన స్థాయిలో మేము ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం. ఆర్థిక సామ్రాజ్య గాదాన్ని, తదితరరకమయిన అన్ని రకాల సామ్రాజ్యవాదాన్ని మేము వ్యతిరేకిస్తాం. అది కలోనియలిజం కాని, కమ్యూనిస్టుదురాక్రమణ కాని-అన్నిరకాలయిన ఏకపక్ష నియంత్రత్వ విధానాల విషయములో మాకుగల పూర్వానుభవ కారణంగా విద్వేషము వుండడం సహజం. మేము మా రాజ్యాంగ చట్టానికి న్యాయవిధానాలకు కట్టుబడి ఉండాలనీ, మా ప్రజలు-మా దేశం ఒక క్రమవిధానం ప్రకారం పురోభివృద్ధినొందాలనీ అనుకుంటున్నాము. శాంతియుతంగా వివాదాల పరిష్కారము జరగాలనే విధానాన్ననుసరించి మాపొరుగువారితోను తదితరప్రపంచంతోను మాకుగల విదేశ సంబంధాలు రూపొందించబడినాయి.

కానీ నిష్పాక్షిక విధానం అవలంబించడంవలననే ప్రపంచశాంతికి బాగా దోహదంచేయగలదని కూడా ఇండియా విశ్వసిస్తున్నది. అనగా పరస్పరం పోటీపడుతున్న రెండుశక్తి కూటాలు అని ఇండియాచెపుతున్న వేటితోను తానుచేరదన్నమాట. అన్ని దేశాలతోను ఇండియా స్నేహపూర్వకసంబంధాలు నిలుపుకోవాలను కొంటున్నది. ఏ సమస్యపైన చూసినా దానినిగురించి స్వతంత్రంగా ఆలోచించి, అందలి న్యాయాన్యాయాలను నిర్ణయించాలను కొంటున్నది.

కలోనియల్ సామ్రాజ్యవాదం అని వ్యాఖ్యానించడానికి వీలున్న ప్రతివిషయంపట్ల భారతీయులకు తీవ్రమయిన అసమానాలున్నాయి. ఇండియాకు స్వతంత్ర పశ్చిమదేశాలకూ మధ్యఅప్పుడప్పుడు అభిప్రాయభేదాలు పొడమడానికి యిదొక కారణం. కలోనియల్ విధానపు దోపిడిని ఆసియా ప్రజలు తేలికగా మరచిపోలేకుండావున్నారు. ఇది సరుంజసమేకూడాను.

ఆసియావారితో అవగాహనపూర్వకంగా స్నేహపూర్వకంగా సరిసమాన స్థాయిలో తాము మెలగాలనుకుంటున్నామని నిరూపించవలసింది పశ్చిమదేశాలవారేనని భారతీయులు చాలామంది భావిస్తున్నారు. ఏ విధమయిన నిబంధనలు లేకుండా అమెరికా ఆహార ధాన్యాన్ని అప్పు ఇచ్చింది. 1950-51 నుంచీ సాంకేతిక సహకార కార్యక్రమం ప్రారంభించబడింది. భారతీయులకుగల ఇటువంటి భయసందేహాలను పారద్రోలడానికి యివి కొంతివరకు తోడ్పడ్డాయి.

ఇండియా అనేకమయిన దేశీయ సమస్యల నెదుర్కొంటున్నది. అయిన ప్పటికీ ప్రపంచంలో ఉద్రిక్తవాతావరణం చల్లబడినకొలదీ దేశీయసమస్యలు మరింత శీఘ్రంగా పరిష్కారం కాగలవనే నమ్మకంతో ఇండియా అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నది.

ప్రపంచశాంతిపట్ల ఇండియాప్రధానంగా శ్రద్ధవహిస్తున్నది. 1952 నవంబరులో జనరల్ అసెంబ్లీలోజరిగినచర్చ సందర్భంలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నది. కొరియాలో శాంతిస్థాపన ఈజనరల్ అసెంబ్లీ పరిష్కరించవలసిన అత్యంత ప్రధానమైన సమస్య. భారతీయుల దృష్టిలో కలోనియల్ పరిపాలన, జాతివివక్షణ అతరువాత పరిష్కారం కావలసిన ముఖ్య విషయాలు.

ప్రపంచశాంతిపట్ల శ్రద్ధకారణంగా ఐక్యరాజ్యసమితిని బాగా బలపరచడం ఇండియా తనవిధానంగా పెట్టుకున్నది 1952 లో ఐక్యరాజ్యసమితి దినోత్సవ సందేశంలో తనదేశపు వైఖరిని అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఇలా వివరించారు.

ఐక్యరాజ్యసమితి ఎంతలోపభూయిష్టమైనదైనప్పటికీ దానివల్లనే ప్రపంచ సుహృద్భావం పెంపొందగలదు. అందువలన ఈసంస్థ యొటువంటి మహాకార్యాలను సాధించాలని ప్రపంచచరిత్ర నిర్ణయించిందో-మానవకోటి వాంఛిస్తున్నదో వాటిని అది సాధించేటట్లు చేయడానికిగాను ఇండియాలో మేము చేతనైనంతగా ప్రయత్నించాం. ఐక్యరాజ్యసమితి ప్రపంచానికి మార్గదర్శకం కాగల సమర్థతగల సంస్థగా మారనిదే అది తన నిజస్వరూపాన్ని దాల్చిందని చెప్పడానికి వీలులేదు.

అనేకకారణాలవల్ల ఇండియాలో ప్రభుత్వం ఎల్లప్పుడు ఐక్యరాజ్యసమితిలో అకుంఠిత విశ్వాసంతో పాటు తన ఓటును వేయలేదు. కొరియాలోసమస్య చర్చనుజరపడం చాలా ముఖ్యమయిన విషయాలలో భావిస్తున్నది. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి విధానాన్ని బలపరుస్తూ పాఠంనుంచిదరళలో ఇండియా తనఓటు నేసింది. దరిమిలా 38 వ అక్షాంశరేఖను సమితిసైన్యాలు అధిగమించడాన్ని ఇండియా వ్యతిరేకించింది. కమ్యూనిస్టు చైనా దురాక్రమణజరిపినదేశమని కూడా ఇండియా ప్రకటించలేదు. ఇలా ప్రకటించడంవల్ల దరిమిలానంప్రతింపులు జరుపగలఅవకాశాలకు వీలు లేకుండాపోతుందనీ, అంతేగాక ఇటువంటి చర్యలవలన మినగూడే ప్రయోజనం ఏమీవుండదనీ ఇండియా వాదించింది. ఐక్యరాజ్యసమితిచర్యవల్లచైనా భద్రతకు ముప్పు యేర్పడిందనేభావన కేవలం అపోహమాత్రమే అయినప్పటికీ నిజంగా ఆవిధంగా భావించడం వల్లనే చైనావారు కొరియాలో జోక్యము కలిగించుకున్నారని భారతీయులు అనేకమంది విశ్వసిస్తున్నారు.

కొరియాలో పోరాటం ప్రారంభమయినప్పటినుంచీ దాని శాంతియుత పరిష్కారానికై ఇండియా కృషిచేస్తున్నది. ఈవిషయంలోఅనేక విధాలా ఇండియాచేసినకృషి ప్రశంసనంగానే కొరియా యుద్ధశకలీలనూర్చిడి విషయములో ఆదేశంచేసినసూచనలు రూపొందాయి.

సోవియట్ కూటమిదేశాలు చైనా మినహాగా ఐక్యరాజ్యసమితిలో అమెరికా ప్రతినిధివర్గ ముఖ్యుడు హెన్రీ కాబట్ లాడ్జ్ జూనియర్ ఈసూచనలు అద్భుతంగాఉన్నాయి. హృదయపూర్వకంగా శాంతిని కాంక్షించేయబడినట్టివి అని ప్రశంసించాడు. ఐక్యరాజ్యసమితిలోని అత్యధిక సంఖ్యాక దేశాలు ఇండియాపథకంన్యాయసమ్మతమయినది, సమాధానపడడానికి సముచితమయిన సూచనలు- అని భావించాయి. కొరియాలో శాంతి సమస్య విషయంలో ప్రపంచ అభిప్రాయాలు యెలావున్నాయో వివరించడానికి ఆ పథకం చాలా తోడ్పడి దని కూడా వారు భావించారు.

ఇండియా రిపబ్లిక్ అయినప్పటికీ కామన్‌వెల్త్‌లో సభ్యత్వమునుకల్గి ఉండడానికే తనంతటతానుగా నిశ్చయించుకొన్నది. కొలంబో పథకాన్ని అమలుజరిపే విషయంలోను, దక్షిణ, ఆగ్నేయాసియాలవిషయంలో కామన్వెల్త్ రూపొందించిన ఆర్థిక, సాంకేతిక సహాయకార్యక్రమాన్ని అమలు జరిపే విషయంలోను ఇండియా దురుసుగా పాల్గొంటున్నది. ఇండోనేషియా స్వాతంత్ర్యాన్ని బలపర్చడంవల్ల కలోనియల్ ప్రజలలో ఇండియా పలుకుబడి చాలాయెక్కువయింది. అయితే ఇండోచైనా లోని అసోసియేటెడ్ రాజ్యాలనుమాత్రం ఇండియాగుర్తించలేదు.

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ఇండియా-పాకిస్తాన్‌లమధ్య కోపాలు అనుమానాలు చాలాఎక్కువగాఉండేవి అయినప్పటికీ అయిదు సంవత్సరాల పాటు స్వతంత్రంగా గడిపిన అనంతరం ఈరెండుదేశాలు మరింత సన్నిహితంగా కలిసిమెలసి కృషిచేస్తున్నాయి. ఈ రెండుదేశాలకు ఉత్తర సరిహద్దు ప్రాంతంలోనున్న కాశ్మీర్ అనేముఖ్యమయిన రాష్ట్రం ఎవరికిచెందాలి అనే విషయం యింకా తేలవలసివున్నది. కాశ్మీర్ మహారాజా కాశ్మీరును ఇండియాలో సంలీనంచేసినప్పటికీ దానిభవిష్యత్తు అక్కడి జనవాక్యం ద్వారానే శాశ్వతంగా నిర్ణయించ బడుతుందని ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటించారు. యీ జనవాక్య నిర్ధారణకు కావలసిన ఏర్పాటుల విషయమై ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘం యింకా చర్చిస్తున్నది. చైనా కమ్యూనిస్టుప్రభుత్వాన్ని ఇండియా గుర్తించినప్పటికీ ఆ చర్య కమ్యూనిస్టుప్రభుత్వాన్ని ఆమోదించడం కాబోదని ఒక ప్రతినిధి అన్నారు. విదేశీయులచెప్పు చేతలకు లోబడి వుండడం చైనావారి స్వభావానికి విరుద్ధమైన విషయమనీ, అంతర్జాతీయకమ్యూనిజంపైన చైనాజాతీయవాదం అంతిమ విజయంసాధిస్తుందనీ భారతీయులలో చాలామంది భావిస్తున్నారు. పీపింగ్ ప్రభుత్వంతో ఎక్కువ సంబంధాలు ఏర్పరచుకోనడంవల్లచైనాలోని జాతీయాభిమానం మరింతశక్తివంతంకాగలదని కూడా కొందరు భారతీయులు విశ్వసిస్తున్నారు. కాని చైనా కమ్యూనిస్టులు జరిపిన 'టిబెట్' విమోచన భారతీయులపాలిటి అశని పాతమయింది.

చైనాలో టిబెట్‌కుగల సంబంధాల సమస్య బలప్రయోగానికి పూనుకోవలసిన అవసరంలేకుండానే పరిష్కరించబడుతుందనే ఇండియాను నమ్మించడం జరిగింది.

ఇండియాలో పలుకుబడిగలవారు చాలామంది సోవియట్ యూనియన్ పట్ల సానుభూతికల్గి ఉండేవారు. మొట్టమొదట్లో సోవియటు యూనియన్‌ను గురించి ఆలోచించినప్పుడు పోలీసురాజ్యం వారికళ్ళలో మెరిలేదు. మిగతా ప్రపంచమంతా నిరోధిస్తున్నప్పటికీ స్వయంకృషివలన అభివృద్ధిలోనికివస్తున్న బడుగు వ్యావసాయక సమాజంవారికి గోచరమయేది. సోవియటు యూనియన్ సాధించిన వస్తునమృద్ధి

కుటుంబ పథకం

పిల్లలుకలగడమనేది దైవేచ్ఛపై ఆధారపడి ఉంటుందని లోగడ నమ్మబడుతూ వచ్చింది. కాని మిగతా ఎన్నో విషయాలలో పాటు శాస్త్రం దీన్నికూడా సాధించింది. ఇప్పుడు పిల్లలుకలగడం దైవేచ్ఛపై ఆధారపడి లేదు. అది పూర్తిగా మానవునిస్వాధీనంలోనికివచ్చింది. మనకు అవసరమైనప్పుడే, కావలసినంతమంది పిల్లల్ని కంటూ అవసరంలేనప్పుడుపుట్టకుండా చేయడమే కుటుంబపథకం. మరోమాటల్లో చెప్పాలంటే పిల్లలుకలగడాన్ని దైవేచ్ఛకువదలి ఏ పదిమందిపిల్లలో కలిగాక విచారించేకంటే తమకుటుంబ ఆర్థిక తదితర పరిస్థితులనుబట్టి ఎంత మందిపిల్లలుకావాలో నిర్ణయించుకొని అంతకుఎక్కువ బిడ్డలు కలుగకుండా కుటుంబ నియంత్రణం చేయడమన్న మాట.

చాలమంది సనాతనులు ఈ విషయాలు చర్చించడం అసభ్యమనో, అనవసరమనో, భావిస్తారు. కాని కుటుంబపథక [నియంత్రణ] ఆశయమేమిటో, దానివలన ప్రయోజనాలేమిటో తెలుసుకొంటే వారు తమఅభిప్రాయాలను మార్చుకొనగలరు. నేడు దేశంలోని అన్నినగరాలలోను పెద్ద ఆసుపత్రులలో కుటుంబపథక [ఫామిలీ ప్లానింగ్] క్లినిక్‌లు పని చేస్తున్నవి. ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తదితర ప్రభు త్వాధినేతలు కుటుంబపథకం అవసరమని చెబుతున్నారు. ఒక కుటుంబపథక గ్రంథానికి ప్రధాని నెహ్రూ సందేశంకూడాయిచ్చారు. వీరి అభిప్రాయాలు ఈ విషయంగా ఇన్నవి:

"జనాభాను అరికట్టవలసిన అగత్యం ఈ దేశంలో ఎంతైనా ఉంది. జనాభాసమస్యలు తీరే వరకూ తక్కిన సమస్యల్ని పరిష్కరించడం కష్టం, దీనికి మొండిగా ఒక పద్ధతిని అనుచరించడంగాక అన్నివిధాల ప్రయోగాలను పరిశీలించి అనుగుణమైన పద్ధతుల్ని స్వీకరించాలి'—ప్రధాని నెహ్రూ.

"జనాభాను నియమించడం అవసరమైతే, విడ్డపుపుట్టుకలేకుండా ఉండాలో నిర్ణయించి ఆవిధంగా తల్లిదండ్రులు పిల్లల్ని కంటుండాలి, ఇదే కుటుంబపథకం. పురుషుడు స్త్రీని బలవంతంచేసి తరచుశిశువుపుట్టికి పాల్పడుతూఉండటం క్రూరకార్యం. నిరంతర శిశువుపుట్టికలన సంసారసౌఖ్యం లుప్తమైపోతుంది. వివాహంవలన ఏ ఆనందాన్ని పొందాలని పురుషుడు ఆశిస్తున్నాడో ఆఆనందమే కరువైపోతుంది. తల్లిపిల్లలు కులాసాగాఉండాలని, అలాంటికుటుంబాన్ని సరిచూచుకుంటూ ఆనందంగాఉండాలని పురుషుడికిఉంటే అతడు విధిగా కుటుంబ పథకాన్ని అవలంభించాలి"- పైన్ ప్రెసిడెంట్, డా॥ రాధాకృష్ణన్.

"జనాభా అభివృద్ధిని అరికట్టడం వాంఛనీయం. దీనికిగాను పురుషులు 25 ఏండ్లవరకు, స్త్రీలు 18 ఏండ్లవరకు వివాహంచేసుకోనకుండా ఉండటము చాలవరకు తోడ్పడుతుందని నాఅభిప్రాయం"— కేంద్రమంత్రిణి రాజకుమారి అమృతకౌర్.

"పెరిగిపోతున్న జనాభా నేడు ఒకముఖ్యసమస్యగాఉంది. సంవత్సరానికి 15 లక్షలమంది చొప్పున జనాభా పెరిగిపోతున్నది. నిరుద్యోగతీవ్రతకు యిది ముఖ్యకారణం"- కేంద్రఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్.

ఈ విధంగానే యు. పి. గవర్నర్ శ్రీ వి. ఎం. మున్షీ, తుద్రానుగవర్నర్ శ్రీ ప్రకాశ మరెందరో ప్రముఖులు అభిప్రాయాలు వెలువరించియున్నారు.

జనాభాసమస్య:

ఒకదేశపు జనాభా ప్రతి 25 సంవత్సరాలకు రెట్టింపు అవనెంచుతుందని మాల్తస్సు నిరూపించాడు. పశ్చిమదేశాలలో కుటుంబపథకం తగినంతగా అమలులోఉన్నందునే ఆక్కడిజనాభాఅభివృద్ధి చాలవరకు అరికట్టబడింది. కాని మనదేశంలో కుటుంబపథకం తగినంతగా అమలులోలేనందున జనాభా విపరీతముగా పెరిగిపోతున్నది. దీనితోపాటు నిరుద్యోగం, ఆర్థికమాంద్యం పెరిగిపోతున్నవి. జనాభా ఈవిధంగానే అభివృద్ధిచెందుతూఉంటే ఒక శతాబ్దకాలంగానే మనకు నిలువనీడ, తినితిండిలేని పరిస్థితి విర్పడగలదు. కాని కాటుకాలు, అంటువ్యాధులు తుఫానులు, భూకంపాలు యుద్ధములుమొదలైన ప్రకృతి వికియలు సంభవించి జననాశాన్ని కల్గిస్తుంటాయి.

జాతీయఆవశ్యకత:

మనదేశపరిస్థితి యిప్పటికే హీనంగాఉంది. ప్రతిరోజూ ఒక కోటి మంది ఆకలితో పడుకొంటున్నారు. ఇటువంటి పరిస్థితిలో మరణాలు అధిక జనసాంద్రతవలననే కలుగుచున్నట్లు నిపుణులు అంచనావేశారు. మనదేశంలో మరణశతి 4; జర్మనీ, ఇంగ్లండు మున్నగుదేశాలలో అది 1 మాత్రమే. ఇంగ్లండులాంటి దేశాలలో మనిషి సగటు ఆయుఃపరిమితి 60 సంవత్సరాలు, మనదేశంలో 25 సంవత్సరాలుమాత్రమే, మంచి ఆరోగ్యపరిస్థితి, ఆర్థిక అభ్యున్నతి ఏర్పడితే మరణశాతము తగ్గిపోతుంది, కాని జనన శతి ఈ విధంగానే కొనసాగుతుంది. సుఖజీవనము, మూర్ఖ, సిచ్చి మున్నగు రుగ్మతలుకలవారు కనిన పిల్లలు సమాజానికి భారంగా లక్షణాదిగా ఉన్నారు. అలాంటిఅనమర్థులు, విరూపులు వంశపారంపర్యం సంక్రమించే లక్షణాలవలననే అస్థికి వస్తున్నారు. అలాంటివారికి జన్మనిగ్రహంకలిగిస్తే మనం యింతమందిరోగస్తులు, విరూపులు అయిన భిక్షుకులను చూడము.

వ్యక్తిగతా వశ్యకత:—

సాంఘిక జాతీయ అవసరాల వలన కేగాకుండా వ్యక్తిగతంగా కుటుంబస్థితిగతులను బట్టికూడ కుటుంబ నియంత్రణ అవసరమౌతుంది. మధ్యతరగతి బీద తరగతి కుటుంబాలలో ఎక్కువమంది పిల్లలు కలగడంవలన వారందరి విషయం ఎక్కువశ్రద్ధ తీసుకొనుటకు వీలుకాక చాలమందిబాల్యంలోనే జనిపోతారు. ఆర్థిక జనాభావలన శిశుమరణాలు ఎక్కువగ ఉన్నట్లు అంతర్జాతీయ కుటుంబ పథక కౌన్సిల్ అధ్యక్షురాలు మిసెస్ మార్గరెట్ సంగర్ నిరూపించింది. తక్కువ పిల్లలుగల కుటుంబాలలో శిశుమరణాలు చాల తక్కువగా ఉన్నట్లుఅనేక పరిశోధనలు తెలియజేస్తున్నవి. ఆ కుటుంబాలకు మంచి వైద్యసదుపాయం పోషక ఆహారం లభిస్తే శిశుమరణాలు తగ్గిపోతాయి. అందువలన తక్కువ ఆర్థిక సంపత్తి కల వారు తక్కువమంది పిల్లలనేకని వారిని బాగుగా పోషించడం [illegible] ఉండాలో నిర్ణయించి ఆవిధంగా తల్లిదండ్రులు పిల్లల్ని కంటుండాలి, ఇదే కుటుంబపథకం. పురుషుడు స్త్రీని బలవంతంచేసి తరచుశిశువుపుట్టికి పాల్పడుతూఉండటం క్రూరకార్యం. నిరంతర శిశువుపుట్టికలన సంసారసౌఖ్యం లుప్తమైపోతుంది. వివాహంవలన ఏ ఆనందాన్ని పొందాలని పురుషుడు ఆశిస్తున్నాడో ఆఆనందమే కరువైపోతుంది. తల్లిపిల్లలు కులాసాగాఉండాలని, అలాంటికుటుంబాన్ని సరిచూచుకుంటూ ఆనందంగాఉండాలని పురుషుడికిఉంటే అతడు విధిగా కుటుంబ పథకాన్ని అవలంభించాలి"- పైన్ ప్రెసిడెంట్, డా॥ రాధాకృష్ణన్.

"జనాభా అభివృద్ధిని అరికట్టడం వాంఛనీయం. దీనికిగాను పురుషులు 25 ఏండ్లవరకు, స్త్రీలు 18 ఏండ్లవరకు వివాహంచేసుకోనకుండా ఉండటము చాలవరకు తోడ్పడుతుందని నాఅభిప్రాయం"— కేంద్రమంత్రిణి రాజకుమారి అమృతకౌర్.

"పెరిగిపోతున్న జనాభా నేడు ఒకముఖ్యసమస్యగాఉంది. సంవత్సరానికి 15 లక్షలమంది చొప్పున జనాభా పెరిగిపోతున్నది. నిరుద్యోగతీవ్రతకు యిది ముఖ్యకారణం"- కేంద్రఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్.

ఈ విధంగానే యు. పి. గవర్నర్ శ్రీ వి. ఎం. మున్షీ, తుద్రానుగవర్నర్ శ్రీ ప్రకాశ మరెందరో ప్రముఖులు అభిప్రాయాలు వెలువరించియున్నారు.

జనాభాసమస్య:

ఒకదేశపు జనాభా ప్రతి 25 సంవత్సరాలకు రెట్టింపు అవనెంచుతుందని మాల్తస్సు నిరూపించాడు. పశ్చిమదేశాలలో కుటుంబపథకం తగినంతగా అమలులోఉన్నందునే ఆక్కడిజనాభాఅభివృద్ధి చాలవరకు అరికట్టబడింది. కాని మనదేశంలో కుటుంబపథకం తగినంతగా అమలులోలేనందున జనాభా విపరీతముగా పెరిగిపోతున్నది. దీనితోపాటు నిరుద్యోగం, ఆర్థికమాంద్యం పెరిగిపోతున్నవి. జనాభా ఈవిధంగానే అభివృద్ధిచెందుతూఉంటే ఒక శతాబ్దకాలంగానే మనకు నిలువనీడ, తినితిండిలేని పరిస్థితి విర్పడగలదు. కాని కాటుకాలు, అంటువ్యాధులు తుఫానులు, భూకంపాలు యుద్ధములుమొదలైన ప్రకృతి వికియలు సంభవించి జననాశాన్ని కల్గిస్తుంటాయి.

జాతీయఆవశ్యకత:

మనదేశపరిస్థితి యిప్పటికే హీనంగాఉంది. ప్రతిరోజూ ఒక కోటి మంది ఆకలితో పడుకొంటున్నారు. ఇటువంటి పరిస్థితిలో మరణాలు అధిక జనసాంద్రతవలననే కలుగుచున్నట్లు నిపుణులు అంచనావేశారు. మనదేశంలో మరణశతి 4; జర్మనీ, ఇంగ్లండు మున్నగుదేశాలలో అది 1 మాత్రమే. ఇంగ్లండులాంటి దేశాలలో మనిషి సగటు ఆయుఃపరిమితి 60 సంవత్సరాలు, మనదేశంలో 25 సంవత్సరాలుమాత్రమే, మంచి ఆరోగ్యపరిస్థితి, ఆర్థిక అభ్యున్నతి ఏర్పడితే మరణశాతము తగ్గిపోతుంది, కాని జనన శతి ఈ విధంగానే కొనసాగుతుంది. సుఖజీవనము, మూర్ఖ, సిచ్చి మున్నగు రుగ్మతలుకలవారు కనిన పిల్లలు సమాజానికి భారంగా లక్షణాదిగా ఉన్నారు. అలాంటిఅనమర్థులు, విరూపులు వంశపారంపర్యం సంక్రమించే లక్షణాలవలననే అస్థికి వస్తున్నారు. అలాంటివారికి జన్మనిగ్రహంకలిగిస్తే మనం యింతమందిరోగస్తులు, విరూపులు అయిన భిక్షుకులను చూడము.

వ్యక్తిగతా వశ్యకత:—

సాంఘిక జాతీయ అవసరాల వలనన

కథానిక

లోకంకోసం

శ్రీ సోమరాజుపల్లి చెంచయ్య

"నీవు రుద్దరున్నారా?"

"... ... ."

"మిమ్మల్నే నండీ!"

'అక్కర్లేదు. ఉన్న అందం చాలదూ!' అన్నాడు, భర్త- బిందెలోనుంచి, కిర్రు చెంబులోనుంచి ఒంటి మీద పోసుకుంటూ-

"చెబుతుకు, నీవునుండా మట్టి పేరుకొని వుందండి!"

"మట్టీ లేదు గిట్టీలేదు. వెళ్ళి విస్తరి వేసి అన్నం ఒడ్డించు." అన్నాడు- మూర్తి. ఆవిడ యింకా తన యెదురుగానే, నిలుచొని వున్నందుకు, మరచురచ చూస్తూ-

రకు కాపురానికి వచ్చినప్పటినుంచి మామూలుగా ప్రతిరోజూ, చూస్తూనే వుంది.అబ్బ! అలాంటిరూపు చూస్తుంటే, ఎక్కడలేని అసహ్యం వేసేది. కాని, నోరు విప్పితే, ధర్మపత్నీ త్వానికి యేమి లోటువస్తుందో, అని... ...లోపలనే, అణుచుకునేది. ఏం చేస్తుంది? భారతనారిగదూ?

కాపరానికొచ్చిన కొత్తలో, రకుకు మూర్తి చేష్టలపట్ల యెక్కడలేని అసహ్యమూ, దానివెంట కోపమూ, పుట్టుకొచ్చినా-

ముసినుని నవ్వులునవ్వుతుంటే, తన కోపాన్ని అణుచుకోవడం, మొదట మొదట కొంచెము కష్టమనిపించినా, రానురాను బాగా అలవాటైపోయింది.

"కూర ఎలా వుందండీ!"

"నీవు తింటావుగా? నన్నెందుకు అడగటం?"

"ఏలావుంది? ఉప్పు తక్కువైందా! ఎక్కువైందా?"

"అందుకే! నీవు తింటే తెలుస్తుందంటున్నాను."

"ఎలా వుంది చెప్పండి?" అని, కొంచెము చిరునవ్వు తళుకులీనుతూ, కూర కలిపిన అన్నంలో, నెయ్యి వడ్డిస్తూ, అడిగింది- రకు.

"ఎన్నిమార్లు చెప్పాను... నన్ను అడగొద్దని. ఒకస్త్రీ చెబితే బుద్ధి వుండాలి."అని కసురుతుంటేనికి, రకు కు ఎక్కడలేని అసహ్యం వేసింది- మూర్తి మోటుతనానికి.

ఎప్పుడూ యింతే... మూర్తి మొండంలో, చిడిముడిపాటు దప్ప, నవ్వు చూపు లేశమైనా కూడా వుంటేగా?

పగలూ యిలాగే తనని చూస్తాడు. రాత్రిళ్ళూ, యిలాగే చూస్తాడు.

ఎండిపోయిన చెట్టునూ, రెమ్మలు పెట్టిన చెట్టునూ రెంటినీ, ఒకటిగానే చూస్తాడు.

ఇతడు లేవరికైనా, తను కంటబడితే చాలు! ఎంతో ఆప్యాయంగా చూస్తారు- తనవేపు. మరి యీ మనిషికి లేశమైనా, గిలిగింతాలేదు. పాడూలేదు.

మరి ఏ మొగాడైతే మాత్రి ముభార్యని, యిలా అపెరుగ్రాలూ, కన్నెత్తి కూడా చూడకుండా వుండే బాతుంటారా? ఒకముద్దూ లేదు. మరి ఏమీ లేదు.ఎప్పుడూ, రుసరుసలే!

"ఏం? పక్కచుట్ట తీస్తున్నారు? ఈ రాత్రి కూడా ఆక్రమాలేనా?" అని, అడిగింది-రకు. మూర్తి పక్కచుట్ట నర్దుకోవడం చూచి.

స్నానం దగ్గిరనుంచి, భోజనంచేసిన దాకా, భర్తమీద రగులుతున్నకోపం యిప్పటికి పరిపూర్ణమైంది.

పెన్నెల గుమ్మునుముందు, పిందార పోసినట్లుగా వుంది. కలలో, తురుము న్న మల్లెపూలు వాసన, యిల్లంతా, కమ్ముకొని, ఒళ్ళంతా పులకలు రేస్తున్నాయి.

మూర్తి పక్కచుట్ట చంకలో పెట్టుకొని, యింట్లోవున్న "భగవద్గీత"తెచ్చి యివ్వమన్నాడు,

ఆవిడ ఒయ్యారంగా, పుస్తకం తెచ్చియిచ్చింది. పుస్తకం, చేతికి అందిచ్చేటప్పుడు, ఆవిడ చేతివ్రేళ్ళు అతనికి తగిలాయి.

మెల్లిగా గాలిగొడుతూ, వుంది. మల్లెపూల వాసన, అన్ని వేపులా, ఘుమాళించి వేస్తోంది.

ఆవిడ పాకిట్లో నిల్చొని, "ఇవాళ రాత్రికి వెళ్ళకపోతే, యేం పోయిందండి?" అంది-రకు.

"ఇవాళ, ఆశ్రమంలో, నామసంకీర్తన' జరగాల్సింది. నేను వెళ్ళకపోతే, సోమయాజులూ, స్వాములూ, అందరూ, నేను రాలేదని, అనుకోరూ?" అన్నాడు-మూర్తి.

అంతే అంతే.....అతని మనసులో యింతే అలోచనా తిగల్టు. తనను యింతసేపు చూసినా!

ఒట్టి బుద్ధావతారం. ఏ కోశానా, చిమటుట్టినంతైనా లేదే మనిషికి?... తనముందర లేకుండా, యెంత త్వరగా వెడితే, అంత బాగుండునను కుంది- రకు.

వెళ్ళకుండా యింకా నిలుచుంటావేం? దీపస్తంభం లాగా- గుమ్మాని కాదురుగా!.

"మరి వెళ్ళండయితే! మీ కోసం వాళ్ళందరూ, యెదురు చూస్తుంటారు గామాలు.'అని. తన వాక్చాతుర్యానికి, తానే నివ్వెరబోయింది.

"ఇదిగో! నిన్నే..... యింటి దగ్గిర జాగ్రత్త."అని, గుమ్మంవేపు తిరిగేడుమూర్తి. రకుకు యీసారి మూర్తి మీద యింకా అసహ్యం, ఎక్కువైంది. ఈలాంటిఘోటకబ్రహ్మచారికి..... మా వాన్న, నన్నెలా యిచ్చి అంట కట్టాడంటు..... అబ్బ..... శుద్ధ మొద్దు.

వెళ్ళేటప్పుడు ఒక్కసారి గూడా వెనక్కి తిరిగి చూళ్ళేదు. ఏమి మనిషి?

చంద్రుడి కిరణాలు ఆవిడ కన్నీటి బాష్పాల్ని తుడిచి, ఓదార్చాయి.

ఇలాంటి నాడికిచ్చి పెండ్లి చేశారేం?

ఇదంతా ఖర్మ!

తోటి, రాజికి, ఎలాంటి మనిషి సంబంధం, కుదిర్చారు. నెల్లూరులో, ఉద్యోగంచేస్తున్నాడతను. వాళ్ళింట్లో అచ్చటా, ముచ్చటగా వున్నారు. అందరికీ, ఆ అదృష్టముండొద్దూ!

తనపూర్వజన్మకర్మకొద్దీ..... ఈ బండ.....మొద్దు, దాపురించాడు- కొంగుడై!

ఎంత సేపటికీ. ఆశ్రమమూ, గీతాపారాయణమూ, యింటివని ..... యింతే... యిలాటి బండను..... నా మెడకు గట్టారు.

అన్నం ముందర కూచుంది. ఏమీ, తిందామనిపించలేదు. అలాగే లేచి చెయి కడుక్కుంది.

వెన్నెట్లో ఒక్కర్తే, మంచము వాల్చుకొని, పడుకుంది.

మళ్ళీ అనుకుంది.

ఎంత చదువుకొని మాత్రం, ఎందుకు! తగలెయ్యనూ? ఎవరికైనా చెబితే తెలుస్తుంది గాని, యీ బండకు..... కుంటకు..... మొద్దుకు ..... యేమి తెలీదు- ఒకటే అడివి గోడు, చిలకగుగ్గిళ్ళూ! యీ బండకు ..... యెంతైనా చెప్పు..... అలాగే చూస్తాడు..... ఎందుకు? పెథవ చూపు.....చూసినా ఒకటే .....చూడకపోయినా, ఒకటే!

దొడ్డు గూకవచ్చినా, తొండరతొండరగా, పనులన్నీ ముగిందుకొని, తలార స్నానంచేసి, ముడిలో పూలు చెట్టుకొని, వడ్డిస్తుంటే, విస్తరి మీదనే వుంటాయి, కండ్లు. పగలు, ఉదయం తాను ఎలావున్నదీ- సాయంకాలం, ఎలా వున్నదీ- అతని దృష్టికి ఏమీ లేదాలేదు. తనముఖంకేసిగాని..... జుట్టుకేసిగాని..... చూడడు ..... ఎందుకు చూడదు..... చూస్తాడు ..... కబోదిపక్షి లాగా.....సుడ్డి కొక్కిరలాగా!.....

ఇలాంటి వెన్నెల రాత్రి..... యీ పులకలెత్తించే పూల వాసన... కమ్మటి గాలి..... తనను విడిచిపెట్టి... ప్రతిరోజు రాత్రి, ఒంటిగా కడిపే, అప్రయోజకులెవరైనా, వుంటారా?

ఇలాంటి కబోదులు కప్పు..... అందరూ, యెందుకిలా వుంటారు?

తన గుడ్డితనంకప్పిపుచ్చుకోడానికి- యిదొక సాకు వైరాగ్యమేనట, తాను యిలా మారిపోవడానికి కారణం. మరి విరాగి అయినవాడు తనను, పెళ్ళెందుకు చేసుకోవాలి? అయిదువేల కట్నం కోసమా? ఇంటికెళ్ళి రచ్చ గెలవమన్నారు. పెళ్ళాన్ని యిలా యేడిపించి, ఏమి పుణ్యం సంపాయిస్తాడు? మరి యింతకూ, అది వైరాగ్యమేనా? అని. వైరాగ్యమే- అయితే, ఒక్క తనపట్లదన్న, మిగతావాటి పట్ల అంత తాపత్రయం దేనికి?

మరి యిలాంటి మొద్దుతో, కాపరం చెయ్యకపోతే యేం?..... చెయ్యకపోతే..... నలుగురూ తనను వేలెత్తిచూపి..... వేళాకోళం చెయ్యరూ?

ఛీ! ఏమిటీ ఆలోచనలు! తన లాంటి వాళ్ళే లోకంమీద ఎందరు లేరు? అందులో, తానూ ఒకతె!

పక్కమీద, అటునుంచి, యిటు పొర్లింది. ముడిలోని, మల్లెపూల వాసనలు మత్తెక్కిస్తున్నాయి. చిలిపి గాలి, పయిటలో! మూరి, గిలిగింతలు పెడుతుంటే- ఒళ్ళు జలదరిస్తోంది.

మళ్ళీ అదే ఆలోచన-

"నాన్న యిలాంటి కబోదికిచ్చి పెండ్లిచేశాడేం?"

దీంట్లో నాన్న తప్పేముంది కనక? అంతా, తన ఖర్మ! విధివిధానము.

అంతే! అనుభవించాలి తీరాలి.

ఇక యీ జన్మకింతే! ఇలా..... నలుగురిలోనం..... శుష్క జీవితం గడపాల్సిందే..... చెక్కిళ్ళ మీంచి కన్నీటి ధారలు, కాలువలుగా ప్రవహించాయి. ఆవిడ లాగే, నిద్రిపోయింది..... ఏడ్చీఏడ్చీ.....

తెల్లవారి పోతుంది. మళ్ళీ తెల్లవారి నప్పటినుంచీ, తిరిగి ఆ యింట్లో .....మూర్తితో, కాపరం చెయ్యాల్సిందే! మరి లేకపోతే..... లోకము, ఆవిడను కులుట అని దుమ్మెత్తిపోస్తుందిగా?

ఇతర గ్రహాలలో జీవకోటి ఉందా?

మూడవ పేజీ తరువాయి

తరంగ భాగాన్నంతకూ అవి మొట్టమొదట తమలోకి పీల్చుకుంటాయి, అంటే సూర్య కిరణాలలోని అధిక భాగం వేడిని అవి వినియోగించుకుంటాయన్నమాట. అంతేకాకుండా భూమి మీది చాల మొక్కలులాగనే, అంగారక వృక్షకోటికి కూడా స్వయం కిరణ ప్రసార గుణం చాలా వుంది. ఇది మొక్కలు వెచ్చగా వుండడానికి తోడ్పడుతుంది. అంతేకాదు, భూమి మీది మొక్కలలాగనే అంగారక వృక్షకోటికూడా తక్కువ ఉష్ణోగ్రతలకు అనుకూలంగా తయారయేశక్తినిపొందివుంటాయి. ఉదాహరణకు సోవియట్ దేశంలో వెర్కొయాన్స్క్‌చట్టునట్ల యీనాడు దాదాపు 200 మొక్కలు మొక్కలున్నాయి. అక్కడి శీతోష్ణస్థితి తీవ్రత అంగారక గ్రహంలోకంటే తక్కువగా లేదు.

నీరు తక్కువగా వున్నదన్న విషయం చూదాము. అంగారక వృక్షకోటి అతితక్కువగా నెమ్మదిని పీల్చుకుంటుంది. ఘనీభవించిన అవి వినియోగించుకుంటాయన్నమాట. అంతేకాకుండా భూమి మీది చాల మొక్కలులాగనే, అంగారక వృక్షకోటికి కూడా స్వయం కిరణ ప్రసార గుణం చాలా వుంది. ఇది మొక్కలు వెచ్చగా వుండడానికి తోడ్పడుతుంది. అంతేకాదు, భూమి మీది మొక్కలలాగనే అంగారక వృక్షకోటికూడా తక్కువ ఉష్ణోగ్రతలకు అనుకూలంగా తయారయేశక్తినిపొందివుంటాయి. ఉదాహరణకు సోవియట్ దేశంలో వెర్కొయాన్స్క్‌చట్టునట్ల యీనాడు దాదాపు 200 మొక్కలు మొక్కలున్నాయి. అక్కడి శీతోష్ణస్థితి తీవ్రత అంగారక గ్రహంలోకంటే తక్కువగా లేదు.

నీరు తక్కువగా వున్నదన్న విషయం చూదాము. అంగారక వృక్షకోటి అతితక్కువగా నెమ్మదిని పీల్చుకుంటుంది. ఘనీభవించిన అవి వినియోగించుకుంటాయన్నమాట. అంతేకాకుండా భూమి మీది చాల మొక్కలులాగనే, అంగారక వృక్షకోటికి కూడా స్వయం కిరణ ప్రసార గుణం చాలా వుంది. ఇది మొక్కలు వెచ్చగా వుండడానికి తోడ్పడుతుంది. అంతేకాదు, భూమి మీది మొక్కలలాగనే అంగారక వృక్షకోటికూడా తక్కువ ఉష్ణోగ్రతలకు అనుకూలంగా తయారయేశక్తినిపొందివుంటాయి. ఉదాహరణకు సోవియట్ దేశంలో వెర్కొయాన్స్క్‌చట్టునట్ల యీనాడు దాదాపు 200 మొక్కలు మొక్కలున్నాయి. అక్కడి శీతోష్ణస్థితి తీవ్రత అంగారక గ్రహంలోకంటే తక్కువగా లేదు.

ఇలాంటి నాడికిచ్చి పెండ్లి చేశారేం?

ఇదంతా ఖర్మ!

తోటి, రాజికి, ఎలాంటి మనిషి సంబంధం, కుదిర్చారు. నెల్లూరులో, ఉద్యోగంచేస్తున్నాడతను. వాళ్ళింట్లో అచ్చటా, ముచ్చటగా వున్నారు. అందరికీ, ఆ అదృష్టముండొద్దూ!

తనపూర్వజన్మకర్మకొద్దీ..... ఈ బండ.....మొద్దు, దాపురించాడు- కొంగుడై!

ఎంత సేపటికీ. ఆశ్రమమూ, గీతాపారాయణమూ, యింటివని ..... యింతే... యిలాటి బండను..... నా మెడకు గట్టారు.

అన్నం ముందర కూచుంది. ఏమీ, తిందామనిపించలేదు. అలాగే లేచి చెయి కడుక్కుంది.

వెన్నెట్లో ఒక్కర్తే, మంచము వాల్చుకొని, పడుకుంది.

మళ్ళీ అనుకుంది.

ఎంత చదువుకొని మాత్రం, ఎందుకు! తగలెయ్యనూ? ఎవరికైనా చెబితే తెలుస్తుంది గాని, యీ బండకు..... కుంటకు..... మొద్దుకు ..... యేమి తెలీదు- ఒకటే అడివి గోడు, చిలకగుగ్గిళ్ళూ! యీ బండకు ..... యెంతైనా చెప్పు..... అలాగే చూస్తాడు..... ఎందుకు? పెథవ చూపు.....చూసినా ఒకటే .....చూడకపోయినా, ఒకటే!

దొడ్డు గూకవచ్చినా, తొండరతొండరగా, పనులన్నీ ముగిందుకొని, తలార స్నానంచేసి, ముడిలో పూలు చెట్టుకొని, వడ్డిస్తుంటే, విస్తరి మీదనే వుంటాయి, కండ్లు. పగలు, ఉదయం తాను ఎలావున్నదీ- సాయంకాలం, ఎలా వున్నదీ- అతని దృష్టికి ఏమీ లేదాలేదు. తనముఖంకేసిగాని..... జుట్టుకేసిగాని..... చూడడు ..... ఎందుకు చూడదు..... చూస్తాడు ..... కబోదిపక్షి లాగా.....సుడ్డి కొక్కిరలాగా!.....

ఇలాంటి వెన్నెల రాత్రి..... యీ పులకలెత్తించే పూల వాసన... కమ్మటి గాలి..... తనను విడిచిపెట్టి... ప్రతిరోజు రాత్రి, ఒంటిగా కడిపే, అప్రయోజకులెవరైనా, వుంటారా?

ఇలాంటి కబోదులు కప్పు..... అందరూ, యెందుకిలా వుంటారు?

తన గుడ్డితనంకప్పిపుచ్చుకోడానికి- యిదొక సాకు వైరాగ్యమేనట, తాను యిలా మారిపోవడానికి కారణం. మరి విరాగి అయినవాడు తనను, పెళ్ళెందుకు చేసుకోవాలి? అయిదువేల కట్నం కోసమా? ఇంటికెళ్ళి రచ్చ గెలవమన్నారు. పెళ్ళాన్ని యిలా యేడిపించి, ఏమి పుణ్యం సంపాయిస్తాడు? మరి యింతకూ, అది వైరాగ్యమేనా? అని. వైరాగ్యమే- అయితే, ఒక్క తనపట్లదన్న, మిగతావాటి పట్ల అంత తాపత్రయం దేనికి?

మరి యిలాంటి మొద్దుతో, కాపరం చెయ్యకపోతే యేం?..... చెయ్యకపోతే..... నలుగురూ తనను వేలెత్తిచూపి..... వేళాకోళం చెయ్యరూ?

ఛీ! ఏమిటీ ఆలోచనలు! తన లాంటి వాళ్ళే లోకంమీద ఎందరు లేరు? అందులో, తానూ ఒకతె!

పక్కమీద, అటునుంచి, యిటు పొర్లింది. ముడిలోని, మల్లెపూల వాసనలు మత్తెక్కిస్తున్నాయి. చిలిపి గాలి, పయిటలో! మూరి, గిలిగింతలు పెడుతుంటే- ఒళ్ళు జలదరిస్తోంది.

ఆషామాషీ

జ్యోతిషంపై విశ్వాసాలు

జ్యోతిషం కేవలం బూటకం, దానిలో నాకేమీ నమ్మకం లేదంటాడు మన ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.

ఇంకా ఎందరో భౌతిక శాస్త్రవేత్తలు కూడ జ్యోతిషాన్ని నమ్మరు. అయినా జ్యోతిష ప్రాబల్యం పూర్తిగా తగ్గిపోలేదు.

ఈ జ్యోతిషికులు ఎన్నో విషయాలు చెబుతారు. భవిష్యత్తులో జరిగే సంఘటనలంటూ కొన్ని జోస్యాలు చేస్తారుకూడ. వాటి ఫలితాలను నమీక్షించిచూస్తే వీరి నిజస్వరూపం బయటపడుతుంది. రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ, సంఘటనలపై జ్యోతిషికులు ఏవో చెబుతుంటారు. ఆ చెప్పినవాటిలో నూటికి ఒకటి నిజమయినా తమ జ్యోతిషం కచ్చితమైనదని చెప్పుకొని ప్రచారం చేసుకొంటారు. ఫలాన సంఘటనను ముందుగనే పేర్కొన్న ఫలాని జ్యోతిషికుడు అంటూ యింకా మరికొన్ని కొత్త ఘటనల్ని ఫోర్‌కాస్టు చేస్తాడు ఇంతవరకు ఈ విధంగా చెప్పబడిన ఘటనల్ని జ్ఞప్తియందుంచుకొంటే ఫోర్‌కాస్టులలో అధిక భాగం నిజంకావడంలేదని తెలుతుంది. ఇందోనేషియా యుద్ధ విరమణ, ఫ్రెంచి స్థావరాల లీనీకరణ, గ్వాటిమాలా పరిస్థితి, ఫ్రెంచి మంత్రివర్గం మున్నగు సమస్యలపై ప్రఖ్యాత జ్యోతిషికులనబడేవారు చెప్పిన ఫోరుకాస్టులు చాల వరకు అసత్యాలయినవి.

యథార్థమయిన ఏదో ఒక ఫోర్‌కాస్టు తీంటే దానికి ఎంతో ప్రచారం జరగడం, తప్పయిన ఫోరుకాస్టులు మరుగున పడిపోవడం జరుగుతుంది. ఎంతోదూరం పోనవసరం లేకుండానే మనం ఈ విషయానికి ప్రత్యక్ష నిదర్శనాన్ని పేర్కొనవచ్చు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి స్వామీ రామానందతీర్థ రాజీనామా యిచ్చినప్పుడు, ఆంధ్రోదయం ఆ పదవికి ఎన్నుకోబడగలదని ఒక ప్రఖ్యాత జ్యోతిషికుడు చెప్పాడు. కాని ఆంధ్రుడే (కొండా వెంకట రంగారెడ్డిగారు) ఎన్నిక కావడం జరిగింది. కొంత కాలం క్రితం హుయిదాబాద్ భానసభలో మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావుగారు ఒక జ్యోతిషికుని వద్దకు వెళ్ళారని, అతడు రామకృష్ణారావు గారు 4 మాసాలే అధికారంలో ఉంటారని చెప్పేరని కొన్ని వర్గాలద్వారా వార్తలు వచ్చాయి. కాని రామకృష్ణారావుగారు 4 మాసాలు మించి మరో 20 మాసాలుగా అధికారంలో ఉన్నారు; మంత్రివర్గ సంఖ్య 8 ఉంటే ఆ మంత్రివర్గం స్థిరముగా ఉండదని త్వరలో విచ్ఛిన్నమయిపోతుందని మరో జ్యోతిషికుడు చెప్పాడు. రకుంది ఉండటం వలన ఆంధ్ర మంత్రివర్గంలో కొంత చిక్కు ఏర్పడినా అది విచ్ఛిన్నం కాలేదు. హైదరాబాద్ మంత్రివర్గం విచ్ఛిన్నం అయే సూచనలు కూడ కనబడటం లేదు.

ఇట్టి ఫోర్‌కాస్టులే 'వారఫలాలు' ఇండియాలోని అన్ని భాషల పత్రికలలో వారఫలాలకు స్థానం ఉంటున్నది. దిన పత్రికలేగాక వార, పక్ష, మాస పత్రికలు కూడ ఈ నక్షత్రఫలాలను ప్రచురిస్తున్నవి. ఉత్తమ శ్రేణికి చెందిన పత్రికలుకూడ కొన్ని ఈ వారఫలాలను ప్రకటిస్తున్నవి. కొంతమంది లో ఈ వారఫలాల పిచ్చికూడ ఎక్కువగా ఉన్నది. మా మిత్రుడొకాయన ఆదివారం పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తూ "ఆంధ్ర ప్రభ" కు 2 అణాలు ముందే జాగ్రత్తపెట్టేవాడు.

వారఫలాల ఉదాహరణలు కొన్ని యిక్కడ తెలుసుకొందాం, ఇవి కట్టుకథలు గావు. యథార్థంగా జరిగినవి.

ఒక పావుకారు వారఫలాలున్న పత్రికలన్నీ కొనడంలో నిర్లక్ష్యం చేసేవాడు కాదు. తన, రాశి కింద ఏ పత్రికలో ఏమి వ్రాసివుందో చూస్తుంటే ఒకదానికొకటి పొంతనకు చాల విభేదం ఉండటం వలన విసుగెత్తి ఒకే పత్రికను నమ్ముకుని ఉండాలని నిర్ధారణ చేసుకొన్నాడు. ఆ సమయానికి ఆ పావుకారుకు లాటరీలో వెయ్యి రూపాయలు వచ్చాయి. ఇదే తరుణం అనుకొని ఆ వారంలోని అన్ని పత్రికలూ తిరగవేశాడు. ఏ పత్రికలో తన అదృష్టాన్ని గురించి ఉంటుందో దాని నే నమ్ముకొని ఉండాలనుకొన్నాడు. కాని ఎందులోనూ తన రాశి కింద ఈ అదృష్టం పేర్కొనబడక పోవడంతో నిరాశచెంది మరొన్నడూ వారఫలాలను నమ్ముకూడదనుకొన్నాడు.

ఒక గుమాస్తా ఏమరుపాటు లేకుండా వారఫలాలు చూస్తుండేవాడు. ఒక వారం తన రాశిలో 3, 4 లలో కుటుంబం అనారోగ్యానికి లోనవుతుందని వ్రాసిఉంది. ఆ తేదీ రాగానే పిల్లల్ని వెంట బెట్టుకొని డాక్టరు వద్దకు వెళ్ళాడు. డాక్టరు పరీక్షించగా ఏ రోగమూ కనబడలేదు. ఎందుకొచ్చారయ్యా అంటే ఈ గుమాస్తా తన వారఫలాలున్న పత్రిక చూపించాడు, డాక్టరు నవ్వుకొన్నాడు.

ఒక నిరుద్యోగి డబ్బులేక చాలా బాధపడుతుండేవాడు. ఆర్థిక మాంద్యంలోనున్న ఇతరులకువలె నేనుకూడ వారఫలాలను ఎప్పుడూచూస్తుండేవాడు. ఆవారం అతని రాశిలో యిలా వ్రాసింది. "ఈవారంలోఆర్థిక చిక్కుకొంత బాధపడుతుంది. ఆప్త మిత్రుడొకడు ఆదుకొంటాడు. ఇది చూసి పరమానందంతో ఉప్పొంగితన ఆప్తమిత్రులెవరా అని ఆలోచనలో పడ్డాడు. బాల్యమిత్రుడైన ఒక బట్టల కొట్టువాడొక్కడే తనకు నన్నిహిత మిత్రుడని అతనికి తట్టింది. వెంటనే అతనిదగ్గరికి వెళ్ళాడు. అతనిని కొంత పైకం అప్పుయివ్వమని అడిగాడు. ఆ వర్తకుడు దానికి సమాధానంగా ఆ వారంలో తన గ్రహస్థితి ఏమీబాగుండలేదనియు, అంతసన్నిహిత మిత్రుడు అడిగినప్పుడుతిరస్కరించవలసిరావడానికి చాలా విచారిస్తున్నానని చెబుతూ తన వారఫలాల పత్రికను మిత్రునికి చూపించాడు. అందులో యిలాఉంది. "ఈవారం మీనహాయాన్ని ఆపేక్షించే మిత్రులవలన మీకుచాలనష్టం కలుగుతుంది" ఇది చూసి మన నిరుద్యోగి వారఫలాల పత్రికలన్నదూ కొనలేదు.

ఇలాంగా జరిగిన యిలాంటి సంఘటనలు ఎన్నోఉండగా కూడా చాల మంది తమ అమాయక త్వాన్ని వదలిచుకొనక ఈవారఫలాలచే తమ జీవితాలను బంధించి నడుపుకున్నవారే విజ్ఞులుగలరు లోనున్నారు. కొన్ని సంఘటనలను ఏదోవిధంగా తమ జీవితానికి అతికించుకొని వారఫలాలు యథార్థమే అని సంతృప్తి చెందుకున్నారు. అందు వ్రాయబడిన దానికి వ్యతిరిక్తంగా జరిగిన సంఘటనలు ప్రత్యక్షంగాకనబడినా వాటిపై నమ్మకాన్ని విడువలేకపోతున్నారు.

మానవులందరినీ 12 రాసులుగా విభజించి వారి జీవితాలన్నీ అరాసుల క్రిందనుండే అరొద్ది పంక్తులలో వ్రాయబడిన విషయాలతో బంధించడం హాస్యాస్పదమని నిష్పక్షపాతంగా పరిశీలించేవారికి తెలుస్తుంది.

ఇక సాముద్రిక శాస్త్ర విషయం మీర్‌బషీర్ యిటీవల హయిదాబాద్ వచ్చినప్పుడు దీనిపై నమ్మకంలేనివారికి కూడా నమ్మకం కలిగించాడు కూడా. అందరి హస్తాలలోని రేఖలూ ఒక విధంగా ఉండవు. కేరోమున్నుసనాసాముద్రిక వేత్తలు కచ్చితమైన సంఘటనల్ని ఫోర్‌కాస్టుచేశారు. కాగా రకరకాల వేషాలు వేసుకొని జ్యోతిషం చెబుతామని బయలుదేరినట్లే సరియైన సాముద్రిక విద్యనభ్యసించక కొందరు శుద్ధాబద్ధాలుచెప్పి అమాయక ప్రజల్ని మోసగిస్తున్నారు. కొందరు ప్రఖ్యాత సాముద్రిక వేత్తలుచెప్పిన విషయాలు కూడా కొన్ని తప్పుకావు. కొందరి చేతులలోనున్న రేఖలు సాముద్రిక శాస్త్రరీత్యా అతనిజీవితానికి అతకవు. మామిత్రులలో ఒకాయనకు సంతానం అధికంగా ఉంటుందని సాముద్రికవేత్త చెప్పాడు. కాని వివాహమై 10 సంవత్సరాలైనా అతనికి యింతవరకుపిల్లలు లేరు. మాబంధువులో ఒకామె చెయ్యి చూసి ఉన్నతవిద్య నభ్యసిస్తుందనీ గొప్పవిజ్ఞురాలవుతుందని ఒక చేయగన్న సాముద్రికవేత్తచెప్పాడు. కాని ఆమె మూడుసార్లు ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష తప్పింది విద్యకు నమస్కరించి చెప్పింది. ఇలాంటివే యింకా ఎన్నో సంఘటనలుండవచ్చు.

ఈఫోర్‌కాస్టులవలన లాభంలేకపోయినా పోనీ నష్టంలేకుండా ఉంటుందా అంటే కొంతనష్టం ఉన్నట్లే కనపిస్తుంది.

జ్యోతిషం, సాముద్రికంలో చెప్పబడిన విషయాలు, లేక వారఫలాలలో వ్రాయబడిన విషయాలను నమ్మి అనేక తమ జీవితాన్ని నడిపిస్తాయనియు, దానికి భిన్నంగా జరగదనియు భావించడంవలన స్వశక్తితో సాధించ శక్యమయ్యే స్వల్పవిషయాలను కూడా వీటికే విడిచిపెట్టడం జరగవచ్చును. తన్నూలాన సోమరితనం ఎక్కువగుతుంది. తాను స్వతస్సిద్ధంగా కష్టపడి ఏదో ఉపాయంతో కార్యాన్ని సాధించుకోవాలనే ఉత్సాహం సన్నగిలి ఈ భారం వారఫలాలకే విడిచేయడం వలన సోమరితనం పెరగడమే గాక నిరాశ ఎదురవుతుంది. పత్రిక దేశాలలోని పత్రికలలో ఈవారఫలాలుండవు. భారతీయపత్రికలుకూడా కొన్ని వారఫలాలు ప్రకటించవు.

ఈజ్యోతిషం, వారఫలాల వ్యాప్తి యిప్పటికీ ఎక్కువగా ఉండడానికి కారణం ఏమిటి? మానవుడుఆర్థికంగా దెబ్బతిని క్లిష్ట పరిస్థితిలో పడిపోవుటనే భవిష్యత్తులో ఏమైనా సుందిరోజులున్నాయేమో మానసికంగా ఆశతో ఈ వారఫలాలలోకి తొంగిచూస్తున్నాడు.

మనం ఈజ్యోతిషం, సాముద్రికం, వారఫలాలను అంత తేలిగ్గా కొట్టివేయడం మంచిదికాదు. ఏటిమీద పడి బ్రతికేవారు మనదేశంలో నేలాటివుండి ఉన్నారు. ఇవి లేకుంటే నిరుద్యోగుల సంఖ్య మరింత ఎక్కువవుతుంది.అనేక యితర మూఢ విశ్వాసాలుగల మన అధ్యాత్మిక దేశంలో వీటిపై నమ్మకాలుండటం పెద్ద కీడు కాదేమో కూడా. అందువలన ఈవ్యాసంమీద మీ మీ అభిప్రాయాన్ని మూర్చుకోండి

:- కె.టి.ఆర్.

గోలకొండ గ్రంథాలయం

రుద్రమదేవి:

రచన: శ్రీ సుంకరసత్యనారాయణ ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, బకింగ్‌హాం పేట పోస్టు, విజయవాడ- 2. 58 పేజీలు 6 అణాలు.

కాకతీయ సామ్రాజ్యచరిత్ర తెలియనివారుండరు. అందు రుద్రమదేవి పేరు వీననివారుననుండరు. దాదాపు ఆంధ్రావని అంకితిని సమర్థవంతంగా పరిపాలించి విజయభేరి మ్రోగించిన వీరవనిత ఈ రుద్రమదేవి. ఈమె జీవిత గాథను బుర్రకథగా వ్రాసిన సుంకర సత్యనారాయణగారు అభినందనీయులు మామూలు బుర్రకథలవలెగాక సత్యనారాయణగారువ్రాసిన "రుద్రమదేవి" ఎక్కువతేజకరంగాఉంది. బుర్రకథ దళాలచే ప్రదర్శించడానికి ఇది ఎంతయు అనువుగాఉంది.

యుగధర్మము:

రచయిత: శ్రీ సంత్ రామ్, అనువాదము శ్రీ సంగమేశ్వర్ "సంగం" ప్రకాశకులు: సేరు లక్ష్మారెడ్డి వకీలు, జోగిపేట 4 అణాలు.

హిందూధర్మము, వేదాంత తత్వములు ప్రాశస్త్యమునువివరించబడినవేకము. విశేషానందము, వైస్ ప్రెసిడెంట్ డా॥ రాధాకృష్ణన్‌గారల వేదాంత తత్వ పరిజ్ఞానము ప్రపంచప్రశస్తిగాంచినది. అయినను ముస్లింలు, క్రైస్తవులు తదితరవిదేశీయులు హిందువుల నెందరినో మోసగించి తమమతంలలో చేర్చుకొనుచున్నారు. దీనిని దుర్యోగుటకు వేదధర్మ ప్రచారానికి పెక్కురు పూనుకొన్నారు. అందు జాతి భేద నిర్మూలనమండలి అధ్యక్షుడైన శ్రీ సంత్‌రాం ఉర్దూలో వ్రాసినగ్రంథంనుండి తెనుగుకము అనువదించబడింది.

భాషారాష్ట్రాలు- కమ్యూనిస్టు దృక్పథం:

విశాలాంధ్ర ప్రచురణాలయము, విజయవాడ, 39 పేజీలు వెల మూడు అణాలు. రాష్ట్రాల పునర్విభజనంపై భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ తీర్మానం, రాష్ట్రాల పునర్విభజన కమీషన్‌కు ఆంధ్ర, తెలంగాణకమిటీల సమర్పించిన మెమోరాండం, విశాలాంధ్ర కమిటీ తీర్మానాలను వివరించే ఈచిన్న పుస్తకంలో భాషారాష్ట్రాలవిషయమై కమ్యూనిస్టుపార్టీ దృక్పథం పూర్తిగా విపులీకరించబడింది.

భారతదేశంలోని ప్రస్తుత రాష్ట్రాలను భాషాప్రాయుక్తంగా విభజించి కేరళ, తమిళనాడ్, విశాలాంధ్ర ఐక్యకర్నాటక, సంయుక్త మహారాష్ట్ర మహాగుజరాత్, పంజాబ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, అస్సాం, రాజస్థాన్, మధ్యభారత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, హిమాచలప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, త్రిపుర, మణిపూర్, బన్ను, మరియు కూర్గ్ అనే 20 రాష్ట్రాలుగా ఏర్పాటుచేయాలని రాజప్రముఖ్ వ్యవస్థను రద్దుచేయాలనికోరుతున్న కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావవలనకలిగేప్రయోజనాలను ఈ పుస్తకములో వివరిస్తున్నది.

తూర్పు పాకిస్థాన్ ఘటనలు

తూర్పు పాకిస్థాన్‌లో యిటీవలి పరిణామాలు పాకిస్థాన్ ప్రజల ప్రజాస్వామిక హక్కులపైదాడిచెయ్

ఎ.జి0-1-6

—తయమును
క్రమపరచండి—
ఉత్సాహంగా
ఉండండి



మంచి ఆరోగ్యమే సుఖము కలిగించును—మంచి ఆరోగ్యముయొక్క రహస్యము ఏమంటే, జీర్ణకోశములో విష మాలిన్యములు చేరకుండుటయే. తళతళ మెరయుచు పొంగే ఈనోస "ఫ్రూట్ సాల్ట్"యొక్క సౌమ్య విరేచన గుణమువల్ల తొలివికరమగు మాలిన్యములు నిశ్చయముగా తొలగించబడును. ఒక గ్లాసు ఈనోస "ఫ్రూట్ సాల్ట్"ను పుచ్చుకొంటే మీ తక్కణము కుర్రపరచుటలోను మరియు మీకు పూర్తి ఆరోగ్యము పట్టుపడ కలిగించుటలోను అది సహకరించును.

ఈనోస్
'ఫ్రూట్ సాల్ట్'
మిమ్మల్ని ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును
దీని గుణము చిరకాలముండుటకుగాను
సీసాలలో అమ్మబడును.
"ఈనోస్" మరియు "ఫ్రూట్ సాల్ట్"
అను మాటలు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు

E.I.O. 6-6-54

కావలెను.

ఈ క్రింద సూచించిన తాలూకా స్థలాలలో మా పత్రికను విక్రయించుటకు నమ్మకమైన ఏజంట్లు కావలెను. వలయువారు మా ఏజన్సీ నియమాలు తెప్పించుకొనుడు. డిపాజిటు పెట్టువారు మాత్రమే ధరఖాస్తు పెట్టుకొనవలెను.

మహాబాయి	అందోలు
మేడ్చెల్	కోడంగల్
ఇబ్రాహింపటం	జహీరాబాదు
ఆత్మకూరు	నారాయణఖేడ్
మక్తల్	మోమినాబాదు
పర్గి	ఆదిలాబాదు
కల్వకుర్తి	నిర్మల్
అచ్చంపేట	రాజూరా
నాగర్‌కర్నూలు	సిర్పూరు
కొల్లాపురం	కాగ్నూరు
కొప్పల్	లక్షట్టిపేట
ఆలంపురం	ఆసిఫాబాదు
యల్లారెడ్డి	హుజూరాబాదు
బాన్స్వాడ	జమ్మికుంట
బోధన్	పర్కాల
ఆర్మూరు	మొలుగు
అందోలు	పాఠాల
మెదకు	మధిర
సిద్దిపేట	ఇల్లెందు
సిరిసిల్ల	కొత్తగూడెం
సుల్తానాబాదు	మిర్యాలగూడెం
పెద్దపల్లి	హుజూరునగరం
మంథెన	

మేనేజరు,
గోలకొండ పత్రిక.



గ్రామ వార్తలు

సాంస్కృతిక మహోత్సవము

జడ్చర్ల, జూన్ 26

నేడు మరియు రేపు స్టేషన్ జడ్చర్ల పట్టణమున మహాబూబునగరం జిల్లా హిందీ ప్రచార సమ్మేళనము. మహబూబ్‌నగరం జిల్లా తెలంగాణా రచయితల సంఘ సమావేశము జరుగుచున్నది. ఈ సమావేశములలో పలు భాషలకు సంబంధించిన పండితులు, కవులు. నాయకులు పాల్గొనుచున్నారు.

ఆదివారమునాటి కార్యక్రమమిది:- సాహితీ సమ్మేళనము, (27-6-54 ఆదివారం ఉదయం 8-30 గం॥ లకు)

అధ్యక్షులు,- శ్రీబందా కనకలింగేశ్వరరావు బి.ఎ.బి.ఎల్. ప్రారంభకులు - శ్రీ కాళోజి నారాయణరావు (అధ్యక్షులు, తెలంగాణా రచయితల సంఘం) విషయము నవ్యసాహితీ వికాసం ఉపన్యాసకులు:- మరాఠీ: శ్రీ ఆర్.యం. జోషి, ఎం. ఏ. కన్నడం: శ్రీరాఘవేంద్ర ఇజిగి తెలుగు: శ్రీ విల్పూరి సుబ్రహ్మణ్యం ఉరుదు: శ్రీహమీదుద్దీన్ షాహిద్ ఎం. ఏ. సమావేశకర్త:-శ్రీ ఇరువెంటి కృష్ణమూర్తి బి.ఏ. సహాయ కార్యదర్శి, తెలంగాణా రచయితలసంఘం) మధ్యాహ్నం: 2-0 గంటలకు విషయనిర్ణయి సభ 3-30 గంటలకు ప్రతినిధుల సమావేశం, 5-0 గంటలకు తీర్మానములు.

మహబూబునగరం జిల్లా తెలంగాణా రచయితల సమావేశం లలిత కళా సమ్మేళనం (సాయంత్రం 6-0 గంటలకు) అధ్యక్షులు:- డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు. ఎం.ఏ.,పి.హెచ్.డి. (డైరెక్టరు, ఆర్ష శాఖ, హైద్రాబాదు) రచయితసంఘ శాఖానివేదిక:- శీఉంగా రామిరెడ్డి ఉపన్యాసములు:- నాటకకళ:-శ్రీ బందా కనకలింగేశ్వరరావు, చిత్రకళ;-శ్రీమిత్తల్ భారతీయ నృత్య సాంప్రదాయము: శ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు. సంగీతం;-శ్రీనోరి నాగభూషణం, సమావేశకర్త:- శ్రీబి. రామరాజు ఎం. ఏ. (ఉపన్యాసకులు, ఉస్మానియావిశ్వకళాపరిషత్తు) రాత్రి 9-30లకు: వికాంకల ప్రదర్శనము. ప్రగతి (ఆచార్య ఆత్రేయది రచితము) నవ్యకళా సమితి, సికింద్రాబాదు.

ఖమ్మంసూర్యాళ్ళలో ఉర్దూ

ఖమ్మం, జూన్ 26

ఒక ముస్లింసంఘము శ్రీ ఇసాక్ అలీఖాన్ ఆధ్వర్యంతో, వరంగల్ స్కూల్ ఇన్స్పెక్టర్ వద్దకు రాయబారం వెళ్ళింది.

పోలీసుచర్యతర్వాత ఉర్దూ భాషను సూర్యాళ్ళనుండి తీసివేశారనిన్ని యిందు మూలంగా ఉర్దూఅభిలాషులకు ఉర్దు నేర్చుకొనే అవకాశంలేకపోయిందనీ వీరు విన్నవించుకొన్నారు.

వీరు తమస్వంతఖర్చు నొకదాన్ని నిర్మించుకొంటే ఏడవతరగతిలోఉర్దూ ప్రవేశపెట్టబడుతుందనీ యిన్స్పెక్టర్ చెప్పగా వీరు సమ్మతించారు.

[ఎ. ఎన్. ఎస్]

ఖమ్మంలో రాజకీయ, రైతు, మహిళా, సభలు

ఖమ్మం, జూన్ 26

మొన్ననే జరిగిన జిల్లాకాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ సమావేశంలో రాజకీయ రైతుల, మహిళా, సమావేశాలు జులై మాసంలో యిక్కడ జరుపబడాలని తీర్మానింపబడింది.

రాజకీయ సమావేశ ఆతిథ్యసంఘ అధ్యక్షులుగ శ్రీకొలిపాక కృష్ణారావ్ వుంటారు. డాక్టర్ బి.రామకృష్ణారావు (ముఖ్యమంత్రి సమావేశ ప్రారంభోత్సవం చేస్తారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీబి.సత్యనారాయణరావు అధ్యక్షోపన్యాసాన్నిస్తారు.

రైతుసమావేశ ఆహ్వాన సంఘాధ్యక్షులుగ శ్రీ చేబ్రా వెంకట కోటయ్య వుంటారు. సరఫరామంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు ఈ సభాప్రారంభోత్సవం చేస్తారు

మహిళా సమావేశ ప్రారంభోత్సవాన్ని శ్రీ బి. రామకృష్ణారావుగారు చేస్తారు. (ఎ.ఎన్.ఎస్.(

రైల్వేధనం కాజేయబడుట

ఖమ్మం, జూన్ 26

రొఖం300 దాకా రైల్వేసొమ్ము కనబడటం లేదని తెలుస్తూంది. ఈధనం ఖమ్మం స్టేషన్‌లో పోయిందో లేక సికింద్రాబాద్‌లోనే పోయిందో యింకా నిర్ధారణగా తెలియలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మం రిక్షావారల సమావేశం

ఖమ్మం, జూన్ 26

ఖమ్మంరిక్షావనివారలు శ్రీకవిరాజ్ మూర్తి అధ్యక్షతన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు పని వారలు ప్రశాంతంగా పూరేగింపు జరిపారు. శ్రీయుతులు మూర్తి, దస్తగీర్‌లు ఉపన్యసించారు.

ఈక్రిందివారు, రిక్షా పనివారల యూనియన్ సభ్యులుగ ఎన్నికైరి:- శ్రీ దస్తగీర్, అధ్యక్షులు; బిచ్చం; కానన్నలు సెక్రటరీలు; మరినలుగురు మెంబర్లు.)ఎ.ఎన్.ఎస్)

మహబూబాబాద్ పంచాయతి సభ

డోర్నకల్, జూన్ 26

డోర్నకల్ పంచాయతి సంఘం వారు, మహబూబాబాద్ తాలూకా పంచాయతీ కమిటీ సభను జరిపించడానికి తీర్మానించారు. ఈసభ జూన్27న జరుగగలదు. శ్రీ అక్బర్ అలీఖాన్ (డిప్యూటీ కలెక్టర్) అధ్యక్షులుగ నుంటారు.

గ్రామ పంచాయతి సభ్యులందరు హాజరు కాగలందులకు కోరబడుచున్నారు. (ఎ.ఎన్.ఎస్)

తిమ్మాపురంలో సాయుధదోపిడి

ప్రజలు దొంగలమధ్య ఘర్షణ

పలువురికి గాయాలు

తిమ్మాపురం, జూన్ 26

19-6-54 రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో కరీంనగరం తా॥ తిమ్మాపురం గ్రామంలో ఆరుగురు సాయుధదొంగలు గంకిడి జోగారెడ్డి అనే రైతుయింట్లో చొరబడిపడుకున్న వారి మెడలపై కత్తులుపెట్టి మాట్లాడుతే చంపుతామని భయపెట్టియిల్లంతా గాలించి సుమారు 1000 రూపాయలు విలువగల బంగారు కెండి నగలుదోచుకొనిన తర్వాత పోలీసువేషాలు నాగబుల్లారెడ్డి యింటికిపోయి నిచ్చెనవేసుకొని యింటిలో చొరబడి తహసీలు రకం వసూలయినవి యిత్తువని కొట్టగా అతడు గోలపెట్టుచు గ్రామంలోకిఉరికి మందిని కుప్పచేశాడు. యింతలో దొంగలు అతనియింటిలో చొరబడి అతని భార్యపైనఉన్న, సొమ్ములు మరియు బంధువుగా వచ్చిన చుట్టముపైగల సొమ్ములు సుమారు 1200 విలువగలవి లాక్కొని బయటికిరాగానే గుమిగూడిన ప్రజలపై తుపాకి కాల్పులు కాల్చారు. కత్తులతోనరికినారు. నాగబుల్లారెడ్డిఅతనిఅన్న యితరులు మొత్తం 8 మంది గాయపడినారు. అతి ప్రమాద పరిస్థితిలో తెల్లవారునరికి కరీంనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడ్డారు. 4 గురికి తుపాకిగుండ్లు 4 గురికికత్తినరుకులు తగిలినవి. యింతకు దొంగలెవరో నిజముగా తెల్యదు. పోలీసువారు దర్యాప్తుచేస్తువున్నారు. దొంగలు లాక్కొన్న వస్తువులు ఆనవాలుగా దొరికినవి. అందులో ఒకటి సిక్కుల వాండ్లదువ్వెనకలదు. ప్రభుత్వమువారు ఆయుధాలన్నీ లాక్కొన్న తర్వాత గూడా తుళ్ళి యీ ఆయుధాలుఎక్కడినుండి వచ్చినవో ఎవరివద్ద ఉంటాయో పోలీసువారు గట్టిప్రయత్నము మీద ఆచూకీతీస్తే దొంగలు బయలు పడగలరు. దొంగలలో ఒకనికి బలమైన దెబ్బలు తగిలినవి.

హైద్రాబాదు కురుమవిద్యార్థి వసతి గృహము

హయ్రాబాదు, జూన్ 24

ది. 23 6-1954 బుధవారముపగలు 5-30 గంటలకు శ్రీ మల్లప్ప కోలూర్ గారి అధ్యక్షతలో కురుమవిద్యార్థివసతి గృహ ప్రథమ కార్య నిర్వాహకసమావేశము జరిగెను. శ్రీనరోత్తమరెడ్డిగారు, శ్రీ జాగీర్దారుగారును సమావేశములో పాల్గొనిరి. ఆర్గురు బీదవిద్యార్థులకు 1954-55 సంవత్సరము ఉచితముగా భోజనవసతి సౌకర్యముల నిచ్చుటకు తీర్మానించబడెను. వసతి గృహము మొదటి జాలైనుండి తెరువబడును. అప్పుడువీరికి ప్రవేశము ఇవ్వబడును. వసతిగృహకార్యక్రమములను చక్కగా నడుపుటకు శ్రీ బట్టము శ్రీశైలముగారి నాయకత్వమున ఐదుమంది సభ్యులు గల ఒక ఉపసంఘము నియమింపబడెను.

సాగుకై ప్రభుత్వ భూముల పంపిణీ

ఆంధ్రప్రభుత్వ నిర్ణయాలు

కర్నూలు, జూన్ 26

ప్రభుత్వ భూములను సాగుకు ఇవ్వడానికి సంబంధించి ప్రస్తుతంవున్న నిబంధనల పునర్విచారణ సమస్యను ఆంధ్రప్రభుత్వం పరిశీలించి, స్వయంగా సాగుచేసుకొనే (భూములు లేని) పేదవారికి- మాజీ కల్లుగీతవారు, వెనుకబడిన తరగతులవారు, నేత పనివారితో సహా-మాత్రమే భూములు ఇవ్వాలని ఆదేశించింది.

ఒక్కొక్కరికి 2 న్నర యెకరాల పల్లంకాని, 5 యెకరాల మెరక కాని యివ్వబడుతుంది. ఇలా యిచ్చేప్పుడు వారికి అంతకు ముందు మరొకచోట భూమిఉంటే, దానినికూడ లెక్కలోకి తీసుకొని మొత్తం పై పరిమితిని దాటకుండా వుండేట్టు చూడబడుతుంది. ఇలా సాగుకుఇవ్వబడిన భూములకు మార్కెట్ ధర వర్తించదు.

దిగువపేర్కొన్న తరగతులభూమి సాగుకు యివ్వడం నిషేధించ బడింది.

1. పోరంబోకులు(చెరువుగర్భాలు) చెరువులోపలి ముందరిభాగం, పచ్చిక బయళ్ళు (పశువులుమేసేవి), పాఠశాలలు, ఆటస్థలాలు, ఆసుపత్రుల వంటి ప్రజోపయోగకరమైనవాటికైన రిజర్వుచేయబడిన ప్రదేశాలు.

2. రిజర్వు అడవికి లేక ఒక చదరపుమైలు. లేక అంతకుమించిన విస్తీర్ణంగల రిజర్వుడ్ కాని బ్లాక్ పక్కనఉంది. 13 నెలలు ఆక్రమణలో లేని భూమి- దానిని సాగుకు యివ్వడానికి జిల్లా ఆటవికాధికారికి అభ్యంతరం లేదని కలక్టరు తేల్చుకొనేవరకూ.

3. తోపులు, విలువైన వృక్షాలుకల భూములు కంటోన్మెంటు లేక పోర్టు హద్దులలో వున్న భూములు.

4. అడవులదట్టం 10వ సెక్షన్ క్రింద రిజర్వు చేయబడిన భూములు సముద్రతీరానికి సమీపంలో- సముద్రపు హైవాటర్ మార్కుకు ఫర్లాంగులోపు దూరంలో వున్న భూములు.

5. విమానాశ్రయాలకు లేకవిమానాలు దిగేచోటులకి లేక ఖనిజాలు, గనులు వున్న ప్రదేశాలకి చుట్టుపట్ల వున్న భూములు.

6. నదుల కరకట్ట (ఫ్లడ్ బాంకు) లోపునగల భూములు, రైత్వారీకాలు కింద లేని ఇతర భూములు,- పూర్వపు కాముందులుపన్ను చెల్లించడం మానిన నదీతల భూములు.

7. పాడిపుట్టి దొరికే భూములు: ప్రజోపయోగానికి గాని యేదయినా మరొక ప్రత్యేక ప్రయోజనానికి కాని అవసరమయిన భూములు.

నిబంధనలు :-

దిగువనిబంధనలకు లోబడి భూములు సాగుకు యివ్వబడుతాయి.

సాగుకు యివ్వబడిన భూములను వంశపారంపర్యా అనుభవించాలి కాని అన్యాక్రాంతం చేయకూడదు. సాగుకుయివ్వడంలో భూములు వున్న గ్రామాలలోని ప్రజలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇచ్చిన మూడుసంవత్సరాల లోగా వాటిని సాగులోకి తీసుకరావాలి. మొదటి మూడుసంవత్సరాలకి భూమి పన్ను- అదివరకే సాగులో వున్న భూమిరేటైనా వుంటే దానికితప్ప- విధింపబడకూడదు. సాగును స్వయంగా భూమినిపొందిన వ్యక్తి లేక అతని కుటుంబీకులు చేసుకోవాలి. లేదా వారి అజమాయిషీకింద మనుష్యుల్ని పెట్టి చేయించుకోవాలి.

సహకార సంఘాలకుకూడ భూములను సాగుకు ఇవ్వవచ్చు అయితేఅవి రిజిస్టరైనవై వుండాలి. వాటి సభ్యులు భూములులేని పేదవారైవుండాలి. ఒక సంఘానికి యిచ్చే భూమి దాని సభ్యులకు విడివిడిగా యిస్తే యెంతవుంటుందో ఆ పరిమితిని దాటకుండా వుండాలి. ఆ సంఘం ఆభూమిని అన్యాక్రాంతం చేయకూడదు. మరొకరికి కౌలుకుయివ్వకూడదు.

కొన్ని సందర్భాలలో భూములుకల రైతులకు కూడ పల్ల అయితే ఒక యెకరం మెరక అయితే రెండు యెకరాలు దాటకుండా యివ్వవచ్చు. అంటే యీ రైతుల భూముల పక్క ప్రభుత్వభూములు- పైచెప్పిన పరిమితి దాటనివి- విడిగా వుండి, అవి ఆ రైతులకి అవసరం వున్నట్టయితేపూర్తి మార్కెట్ ధరపై వాటిని వారికి సాగుకు యివ్వవచ్చు.

దిగువపేర్కొన్న సందర్భాలలో ప్రభుత్వ భూముల్ని ఆక్రమించుకొన్న వ్యక్తులు వాటినుండి తొలగింపబడతారు.

1. ఆక్రమణదారు భూమిలేని పేదవాడు కాకపోతే భూమిపూర్తి ఆక్రమణనుండి తొలగింపబడుతాడు, 2 ఆక్రమణదారుభూమిలేని పేదఅయివుండి,

ఇంజనీరింగ్ సర్వీసులు

కొత్తఢిల్లీ, జూన్ 26

ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షలలో పాల్గొనే అభ్యర్థులు వ్రాతమూలకమైన పరీక్షలో పాల్గొనడానికి అనువుగా లండన్‌లో ఒక పరీక్ష కేంద్రాన్ని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటుచేసింది.

1954 డిసెంబరులో జరిగే ఈపరీక్ష అదేకాలంలో లండన్‌లో కూడా జరుపబడుతుంది, ఈ పరీక్షకు హాజరుకాదలచిన విదేశాలలోని భారతీయ విద్యార్థుల సౌకర్యంకోసం ఈ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయబడింది.

అతనికంటె రెండున్నర యెకరాల పల్లానికి లేక 5 యెకరాల మెరకకన్న మించియేమైనా భూమి వున్నట్టయితే అలా పైనవున్న భూమినుండి అతడు తొలగింపబడుతాడు. 3. భూములకై రాజకీయ బాధితులు పెట్టుకున్న దరఖాస్తులలో 14-4-1952 నాటికి వాయిదాలో వున్నవాటిని అప్పుడు అమలులోవున్న నిబంధనల పరికారం పరిశీలించ వచ్చును. అయితే యీ విధంగా కోరబడిన భూమి దరఖాస్తు చేసేనాటికి శిక్షజమాదారు ఆక్రమణలో లేనిదై వుండాలి.

రాజకీయ బాధితులకు పట్టాలు యిచ్చిన సందర్భంలో, ప్రభుత్వం వారి జోలికిపోదు. తాత్కాలికంగా సాగుకుయిచ్చిన సందర్భాలలో, అలా యివ్వబడిన సమయానికి అనిశిక్షజమాదార్ల ఆక్రమణలో లేనిచో వాటికి పట్టాలు ఇవ్వబడుతాయి.

సరిక్రొత్తవిసమర్థమైనవి ప్రత్యేకమైనవి
అగు నీటి పారుదల, పారిశుద్ధ్యము,
పనిముట్లు కొరకు చవుకధరలలో
సంప్రతించండి :-
కె. కరుణాకర్ అండ్ సన్స్
కంట్రాక్టర్లు, మరియు సేనిటరీ ఇంజనీర్లు
నిర్మాతలు: రెడ్డిహాస్టల్ బిల్డింగ్
జి. పి. ఓ. లేన్ ఆనిద్‌రోడ్, హైద్రాబాదు- (ద)

9 వ సంయుక్త వారం
బసంత్ పిక్చర్స్ వారి
అలిబాబ మరియు నలుబది దొంగలు
స్టేట్ టాకీస్ — నయాపూల్.
దిల్షాద్ టాకీస్ — హయ్రాబాదు.

నేటిరాత్రి — నేటిరాత్రి
'మనోహర'
7 వ వారము — రాయల్ — హైద్రాబాదు (హిందీ)
4 వ వారము — ప్యారడైస్ — సికింద్రాబాదు. (తెలుగు)

నేటి రాత్రి — నేటి రాత్రి
ప్రకాశ్ పిక్చర్స్ వారి కానుక.
"బాలానందం"
(తెలుగు)
చిత్ర సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 2-45, 6-0, 9-30 గం॥
చమియా రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి
జయంత్ దేశాయ్ వారి
"మిస్ మాల"

ప్రభాత్- హైద్రాబాద్ ● మినర్వా-సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గంటల.

నోటీసు

కంతం రామయ్య వ॥ లక్ష్మి తి రిటైర్డ్ ఫారెస్టు రేంజరు తా॥ లోక్కాపురం తా॥ భువనగిరి జిలె నల్లగొండ.

ఇందుమూలమున సమస్త సోదర సోదరీమణులకు తెలియ చేయడం యేమనగా, ది. 11/6/54) రోజున, కె. జగన్ మోహన్ వ॥ కె. రామయ్య పా॥ లోక్కాపురం తా॥ భువనగిరి అను పేరుతో కొన్ని నోటీసులు భువనగిరి మరియు లోక్కాపురం మరి కొన్ని చుట్టుపల్లెలలో పంచివున్నాడు అట్టి నోటీసులలో ఇట్లు వ్రాసినాడు (నన్ను శాస్త్రయుక్తంగ దత్తపుత్రుణ్ణి కె. రామయ్య తాతగారు చేసుకున్నారు. వారసుగా చేసుకున్నారు. కొన్ని రోజులనుంచి వీరు అనారోగ్యంలో వుండటంవలన వీరుస్మృతి కోలుపోయి మనస్సు స్తిమితం లేకుండ వుండటంనుంచి వ్యతిరేకులు, వీరిని వశపరుచుకొని ఆస్తిని నష్టపెట్టతలచినారని యింక యేమేమో శుద్ధ అబద్దాలు వ్రాసినారు. దానికి జవాబు వ్రాయనవుతున్నది.

వీరు నాకు శాస్త్రయుక్తంగా దత్తపుత్రుడుకాడు, శాస్త్రయుక్తంగా నేను వీరిని దత్తస్వీకారం చేసుకొనలేదు, నా వద్ద లేడు, భార్యాపిల్లలయుక్తం యెక్కడ వుంటాడో తెలువదు, నావద్దకు రాడు. నేను యేడు సంవత్సరాల నుంచి పాలిషు వలన కాళ్ళు చేతులు పడిపోయి పరవశుడనై వున్నాను కాని వీరు నన్నుచూడలేదు, వీనిచర్యలు ఇట్లువుండగ నాకు దత్తపుత్రుడు ఎట్లు అవునో తెలువదు. నా ఆస్తి అంతా చెల్లాచెదరుఅవుతువున్నది యెవరూ చూచేవారులేరు ఇట్టి సమయంలో జగన్ మోహన్‌గారు చూచి, ఆస్తిని అపహరించే యెత్తుచేస్తూ నా ఆస్తిపై నాకు క్రయవిక్రయములకు హక్కులేదని శుద్ధఅబద్ధాలు వ్రాసినాడు. నేను రోగిష్టి నని చూచి ఇట్లు పన్నాగం పన్నుతువున్నాడు. ఆయన చరిత్ర సమయం నచ్చినప్పుడు తేటతెల్లం కాగలదు, అట్టి నోటీసు అబద్ధాల వ్రాతను, నమ్మవద్దు నా ఆస్తికి నేను సర్వాధికారిని. యే ధర్మశాస్త్రం కూడ, నాకు అడ్డులేదు, కనుక తెలుపనైనది.

ఇట్లు

కంతం రామయ్య

మొకాం లోక్కాపురం,

వ భువనగిరి.

ది/ 15/6/54.

నపుంసకతైలం

అంగనరములు బలహీనత చెందిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ. 10/- లు. వి. పి. రూ. 1-4-0.

కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.

డా॥రత్నంసన్సు మెడికల్ హాల్ మలక్‌పేటనిల్డింగ్స్,హైద్రాబాదు-(ద)

నేటిరాత్రి నేటిరాత్రి

'శోభ'

తారలు: ఉషాకిరణ్, సునంద, మంజు.

లిబర్టీ హైద్రాబాదు.

చౌ ఎన్ లైచే ఢిల్లీలోని చారిత్రక ప్రదేశాల సందర్శన

ప్రతిచోటా చైనాప్రధానికి ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జూన్ 26

చైనా ప్రధానమంత్రి మిస్టర్ చౌ ఎన్ లై నేటిఉదయం ఢిల్లీలోను దాని చుట్టు వైపులా చారిత్రక ప్రాముఖ్యం గల వివిధ ప్రదేశాలలో వర్యటించారు ఈ ప్రదేశాల సందర్శనలో ఆయన రెండుగంటల కాలం వ్యయపరిచారు.

ఆయన నెంటు ఢిల్లీలోని చైనారాయబారి ఢిల్లీముఖ్యమంత్రిబ్రహ్మప్రకాశ్ ఆరోగ్యమంత్రిణి డా॥ సుశీలానాయర్, చైనా రాయబారి కార్యాలయోద్యోగులు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఉన్నారు

ఆయన పర్యటించిన అన్నిప్రదేశాలలోను ప్రత్యేకవందన సమర్పణం జరిగింది. చాల ప్రదేశాలలో ఆయనకు అనేక పూలమాలలు వేయబడినవి. పూలగుత్తులు బహూకరించ బడినవి. మార్గమంతటా వేలాది జన సమూహం రెండువైపులా నిలబడికీర్తిహర్షధ్వానాలు చేసినవి.

ఈ హర్షధ్వానాలు చైనా ప్రధానికి చాల సంతసం కలిగించినట్లు ఆయన కనిపించారు. చిరునగవుతో ప్రతి నమస్కారం చేశారు.

రాష్ట్రపతి భవనంనుండి చౌఎన్‌లై బృందం తిన్నగా కారులలో ఢిల్లీకి 8 మైళ్ళదూరంలోగల కుతుబ్‌మీనార్ వద్దకు వెళ్ళింది. చైనాప్రధాని దర్శనం చేసుకొనడానికి మెహరాలి తదితర సమీప గ్రామాలనుండి వేలాది గ్రామస్థులు వచ్చి అక్కడనేరారు. ఇక్కడ ఆయనకు పూలమాల వేయబడి మామిడి పండ్లు బహూకరించబడినవి. కృతజ్ఞతలతో ఆయన వాటిని స్వీకరించారు. ఈ చారిత్రాత్మక కుతుబ్‌మీనార్ ప్రాముఖ్యం ఆయనకు వివరించ బడింది. ఆయన చాల శ్రద్ధగా విన్నారు.

కుతుబ్‌మీనార్ వద్ద 15 నిముషాలు గడిపిన తరువాత చైనా ప్రధాని కల్కాజి, లాజపత్‌నగర్, మాల్వీయనగర్ మున్నగు కాందిశీక కాలనీలకు వెళ్ళారు. చౌ బృందానికి స్వాగతం యివ్వడానికి ఆ యిండ్లలోని పురుషులు, స్త్రీలు, పిల్లలు అధిక సంఖ్యలో బయటకువచ్చారు. "ఇండియా-చైనా మైత్రి చిరకాలం వర్ధిల్లాలి" "హిందీ- చీనీ భాయ్ భాయ్" మున్నగు నినాదాలు చేయబడినవి. కాల్కాజి, మాల్వీయ నగర్‌లో కొంతసేపు గడిపిన తరువాత చౌఎన్ కస్తూర్బా నికేతనానికి వెళ్ళారు లాజపత్ నగర్‌లో కాందిశీక శిక్షణ కేంద్రం అది. ఈ కేంద్రము అలంకరించబడి ఉంది.

ఇక్కడ స్త్రీలు, పిల్లలు పనిచేస్తుండటం చూస్తూ చౌ బృందం 20 నిమిషాలుగడిపింది. ఈనికేతంలోజరిగే పనిని ఆయన ప్రశంసించారు.

నికేతనంనుండి చైనాప్రధాని బృందం జేనిక్ విద్యాశిక్షణ సంస్థ అయిన జమియామిల్యాకు వెళ్ళారు. అక్కడ ప్రిన్సిపాల్ అధ్యాపకవర్గం స్వాగతమిచ్చింది. ప్రిన్సిపాల్ చైనా ప్రధానికి కొన్నిపుస్తకాలు బహూకరించారు.

జమియా మిల్యానుండి చౌ బృందం రాజధానిలోని పెద్దమసీదుఅయిన జామ్మామసీదుకు వచ్చి వి. ఆ మసీదు ద్వారంవద్ద ప్రాంత లోని ముస్లిం ప్రముఖులు చైనానాయకునికి స్వాగతంచెప్పి పూలహారంవేశారు. బహుశా స్టేంలేక పోవడంవలన ప్రధాన మసీదులోనికి వెళ్ళలేదు.

తరువాత నూతన బృందంతో పాత ఢిల్లీ ముఖ్యబజారుల గుండా ఒకసారి చుట్టివచ్చారు. పాతఢిల్లీలోని పెద్ద పూల కేంద్రం చాందినిచౌక్ ద్వారా ఆయన ఢిల్లీ టౌన్‌హాలుకు వచ్చారు. కారులకరస బజారుగుండా వెళుతుంటే ప్రజలు తమ పూల వెలువలకు వచ్చి చైనాప్రధాని దర్శనం చేసుకొన్నారు. చాల మంది తమ యిండ్ల బాల్కనీలలో నిలబడ్డారు.

ఈప్రదేశాలలో ఎక్కడా ఆగకుండా చైనా నాయకుడు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ పాతసెక్రటేరియట్ హెడ్ క్వార్టర్సువద్దకు వచ్చారు. ఇక్కడ ఢిల్లీ ముఖ్యమంత్రి చౌదరి బ్రహ్మప్రకాశ్, ఢిల్లీ ఆరోగ్యమంత్రి జీడా॥ సుశీలనాయర్ తదితర ఢిల్లీ ప్రభుత్వ అధికారులతో చైనాప్రధాని ఫొటో దిగారు. దీంతో నేటి ఉదయపు రెండు గంటల పర్యటన పూర్తికాగా చైనాప్రధాని తిన్నగా రాష్ట్రపతి భవనానికి వెళ్ళిపోయారు.

రాయపల్లి లంబాడీలకు భూమి

భూదాన యజ్ఞ సమితిచే 250 ఎకరాల పంపకం

హయిద్రాబాద్, జూన్ 26

స్వామీరామానంద తీర్థ; శ్రీ ఉమ్మెత్తల శేషవరావు (రాష్ట్ర) భూదాన యజ్ఞ సమితి కన్వీనర్) ఈవారంలో హుజూర్‌నగర్ తాలూకా రాయపల్లిలో 19 లంబాడీ కుటుంబాలకు 250 యెకరాల భూమిని పంపకంచేశారు.

రాయపల్లిజమీందార్ శ్రీ బాపూ సాహెబ్ దేశ్‌పాండే భూదానయజ్ఞ సమితికి 250 ఎకరాల భూమినిదానం చేయడం పాఠకులకు విదితమే.

మిగిలిన 250 యెకరాలు త్వరలో భూములులేని రైతులకుపంచబడుతుంది

ఈగ్రామంలో సమితిచే భూమిపదానంచేయబడిన 19 లంబాడాకుటుంబాలు ముఖ్యంగా వ్యవసాయంవృత్తిగా కలిగి చిరకాలంగా స్థిరపడినవారు వారికి సమితి పట్టాలుయిచ్చింది.

ఈభూమి పంపకంలో హుజూర్‌నగర్ తాలూకా తహసీల్‌దారు శ్రీ లక్ష్మణరావు, భూదానంచేసిన శ్రీ దేశ్‌పాండే గారలు కూడ పాల్గొనారు,

విశాలాంధ్ర గవర్నర్‌గా నిజాం ఉండరాదు

డా॥ ప్రకాశచంద్ర శతపథి ప్రకటన

విజయవాడ, జూన్ 23

డా॥ ప్రకాశచంద్ర శతపథి ఇలా వ్రాస్తున్నారు:

"విశాలాంధ్రరాష్ట్రమును ఏర్పరచి దానికి నిజాంనవాబును గవర్నర్‌గా నియమించవలసిందిగా ఫజలలీ కమిషనుకు ఆంధ్రప్రభుత్వం నివేదికనందజేసినట్లుగా ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ కె. వెంకటస్వామి విశ్వనాథంగారు ప్రకటించియున్నారు. విశాలాంధ్ర కోరటము హర్షణీయమేకాని నిజామునుగవర్నర్‌గా అంగీకరిస్తూ ఫజలలీ కమిషనుకు నివేదించడం మాత్రం యావదాంధ్ర ప్రజల అభిమతానికి విరుద్ధమయినట్టిది. గవర్నర్లు రాజప్రముఖుల వ్యవస్థనే యుంచరాదని కోరవలసిన స్థితికక్కుల్లో నిరంకుశప్రభువుగానుండి దేశారిష్టకరమయిన పరిపాలనసెరపి, ప్రజలనుపీడించిన వ్యక్తిని గవర్నరుగా నుండవలసిందిగా కోరిఅంగీకరించడం అతివిచారకరమయిన విషయం. అందు నా ఒక రాష్ట్ర ప్రభుత్వ మంత్రి ఇట్టి అనభిలషణీయమయినట్టివాంఛను వెలిబుచ్చడం మరింతఘోరం. నేటి ఆంధ్రప్రభుత్వంలో మంత్రులుగానున్న ముఖ్యమంత్రి ప్రకాశంపంతులుగారు, తిమ్మారెడ్డిగారు కోటిరెడ్డిగారులోగడ విశాలాంధ్ర మహానభ కార్యవర్గసభ్యులుగానుండి నిజాంరాజప్రముఖ్ వ్యవస్థను వ్యతిరేకించిచేసిన తీర్మానములను అంగీకరించినదారే వరంగల్‌లోజరిగిన విశాలాంధ్రమహానభ సమావేశములో నిజాం రాజప్రముఖ్ గిరిని రద్దుచేయవలసినదిగా ఆమోదంతెల్పిన వీరే నేడు నిజాం గవర్నరుగిరిని సమర్థించడములో యెంతయేని దిగజారుడుతనం, అప్రజాస్వామికత ప్రస్ఫుటమగుచున్నది. ఏది యేమయినా ఆంధ్రప్రజలు ఈ సూచనకు ఆమోదం తెలుపజాలరు. ఆంధ్రప్రజలెల్లరూ ఈసూచనను వ్యతిరేకిస్తూ ఫజలలీ కమిషనుకు నివేదికలు పంపవలసిందిగా కోరుచున్నాను."

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

పోటీనుండివిరమించవలసిందిగా చౌహాన్‌కు మిత్రుల సలహా

హయిద్రాబాదు, జూన్ 26

హయిద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగాజరపడానికి ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలుచేస్తున్నారు. ఎన్నిక జూలై 10 వ తేదీన జరుగుతుంది.

శ్రీ వెంకట్రావ్ జాధవ్ పోటీనుండి విరమించడంతో మల్లప్ప కౌలూరు దేవీసింగ్ చౌహాన్‌గారలుమాత్రమే రంగంలో మిగిలారు.

అందు మాజీమంత్రి శ్రీ దేవీసింగ్ చౌహాన్ హయిద్రాబాదు కేంద్రసహకారయూనియన్ అధ్యక్షులుగానున్నారు. ఆ పదవి ఆయన పూర్తికాలాన్ని తీసుకొంటుంది. ఈ దృష్ట్యాను తదితర విషయాల దృష్ట్యాను పోటీచేయాలనే నిర్ణయాన్ని పునః పరిశీలించుకోవాలని ఆయనమిత్రులు కొందరు శ్రీచౌహాన్‌కు సలహాయిచ్చారట. శ్రీచౌహాన్ ఆయన మిత్రుల సలహా పాటించి జూలై 2 వ తేదీలోగా పోటీవిరమిస్తే మల్లప్ప కౌలూరు ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నుకోబడుతారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

పరీక్షాఫలితాలు వివరణ

హయిద్రాబాదు, జూన్ 26

జూన్ 23 వ తేదీనాటి కొన్ని స్థానికపత్రికలలో బి. ఎస్. సి పరీక్షకుకూర్చున్న ఒక అభ్యర్థిని ఫలితాలు ఏప్రిల్ 1954 లో జరిగిన పరీక్షకు కూర్చున్న ఇతర విద్యార్థులతోపాటు ప్రకటించబడలేదని ఒక వార్త ప్రకటింపబడింది. ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆ విద్యార్థిని ఫలితాలనుగురించి విచారించగా ఆమె ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైనట్లు, అంతేగాక మెరిట్ క్రమంలో నాలుగవస్థానం పొందినట్లు తెలుస్తున్నది. ఫలితాలలోపొరపాటున ప్రకటింపబడలేదని నవరణ జారీచేయడానికికూడా యూనివర్సిటీ ప్రతిష్ఠకు భంగకరమనే మిషపైన సిద్ధపడటము లేదు అని ఆ వార్తలోఉన్నది.

అభియోగంలో మొదటి అంశానికి సంబంధించినంతవరకు టైపింగు పొరపాటువల్ల 522 నెంబరు బి. ఎస్. సి. పరీక్షఫలితాలలో ప్రకటితంకాలేదు. అందువల్ల ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణులైనఅభ్యర్థుల జాబితాలో ఆ నెంబరు చేర్చబడలేదు. ఫలితాలు ప్రకటితమైన రోజే జరిగిన పొరపాటుగురించి తెలిసింది. వెంటనే అభ్యర్థినికి కాలేజీ ప్రిన్సిపాల్‌ద్వారా ఫలితం తెలియజేయబడింది. వార్తలో పేర్కొనబడినట్లుగా అభ్యర్థిని ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలుకాలేదు. మెరిట్ ప్రకారము నాలుగోస్థానం పొందలేదు.

ఇక యూనివర్సిటీప్రతిష్ఠకు భంగకరంకాబట్టి నవరణ జారీచేయడానికి యూనివర్సిటీ సిద్ధముగాలేదు. అని చేయబడిన ఆరోపణవిషయం. పరీక్షా ఫలితాలను ప్రకటించడంలో 1949 సంవత్సరంలో ఆమోదింపబడిన నియమాలు తు. చ. తప్పకుండా అనుసరించబడుతున్నవి. నియమాలు ఈ దిగువ ఉదాహరింపబడుతున్నవి.

ఆ. ప్రతి పరీక్ష ఫలితాలుకూడా అధ్యాపకసిబ్బందికిచెందిన కె టె టి డ్ సభ్యులద్వారా కూర్చబడుతవి. వీరికి కూర్పువిషయమై పూర్తిస్వాతంత్ర్యం ఉంటుంది. ఈ విధంగా తయారుచేయబడి ప్రకటింపబడేఫలితాలను ప్రొవిజనల్ ఫలితాలని అంటారు.

ఇ. ప్రొవిజనల్ ఫలితాలు ప్రకటితములైన తేదీ మొదలుకొని వారము రోజులజాకా ప్రొవిజనల్ మైగ్రేషన్ సర్టిఫికెట్లు మార్కుల మెమోరాండములు జారీచేయబడగలవు. ఈ లోపుగా టాబులేటర్లు- ఫలితాలనుకూర్చేవారు- మళ్ళీఒక సారి ఫలితాల పరిశీలన చేస్తారు. ప్రొవిజనల్ ఫలితాలలో ఏమైనాపొరపాట్లుజరిగియుంటే వెంటనే అభ్యర్థికి తెలియజేయబడుతుంది.

ఉ. మార్కుల మెమోరాండము మొదటైనవి జారీచేయబడిన తరువాత అభ్యర్థికివచ్చిన మార్కులపైన ఫలితాలలో మార్పులుచేయవలసిందిగా కోరినట్లయితే అభ్యర్థికోరిక అంగీకరించబడగలదు.

ఎ. మార్కులను మళ్ళీ లెక్కించవలసిందిగా కోరడానికికూడా అభ్యర్థులకు హక్కుఉన్నది. మార్కులు రెండవసారికి లెక్కించబడినతరువాత ఫలితాలలో మార్పు కలుగుతున్నట్లయితే ఆతరువాత సరియైనఫలితాలు ప్రకటింపబడగలవు.

ఈ నియమాలననుసరించి చేయగల నవరణలను యూనివర్సిటీ చేసినతర్వాత నవరణచేయలేదని అభియోగించడము నిష్ప్రయోజకం. అనలు ఆ ప్రశ్నకు ఆస్కారమే లేదు. ప్రొవిజనల్ ఫలితాలలో జరిగిన పొరపాటువల్ల అభ్యర్థులు అక్రమప్రయోజనాలను పొందడానికి నియమాలు తీవ్రంగా కర్షిస్తున్నవి.

గంగపుత్ర సంఘ మహాసభ

శ్రీ రంగారెడ్డిగారిచే సభ ప్రారంభం

హయిద్రాబాద్, జూన్ 25

మూడు రోజులుపాటుగాజరుగనున్న అఖిల హయిద్రాబాద్ గంగపుత్ర సంఘ సమావేశం నేటి ఉదయం కాచిగూడాలోని తుల్జాభవన్‌లో ప్రారంభమైనది. ఈసమావేశానికధ్యక్షులు శ్రీనందిరి బాలయ్య.

రెవిన్యూమంత్రి శ్రీకె.వి.రంగారెడ్డి గారు సభాప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ మాట్లాడుతూ వీరు హయిదరాబాద్ ప్రభుత్వం వెనుకబడిన జాతులవారికి అభివృద్ధికై అన్నిచర్యలుతీసుకుంటున్నదని గంగపుత్రులు కూడా వెనుకబడిన జాతులక్రింద చేర్చబడుటచే ఈ ప్రభుత్వ సహకారాన్ని వినియోగపరచుకోవాలనిన్నీ ఉద్బోధించారు.

పి.డబ్ల్యు.డి. లేబరు మంత్రి శ్రీజి. ఎస్. మేల్‌కోట్టే జాతీయజెండాను ప్రతిష్ఠించారు. వీరు మాట్లాడుతూ ప్రతివారు జాతీయజెండాకు గౌరవ మర్యాదలివ్వాలన్నారు. ప్రభుత్వం ప్రజలనెదుర్కొంటున్న విషమసమస్యా పరిష్కారానికై ప్రయత్నిస్తూవున్నది. నిరుద్యోగ సమస్య తదితర ముఖ్యసమస్యలను రూపుమాపాలని ప్రభుత్వం ప్రయత్నిస్తూంది. కాని ముఖ్యంగా అధిక జనాభాగల మనదేశంలో ప్రభుత్వం తలపెట్టున్న వివిధ దేశాభ్యుదయ స్కీముల ఆచరణలో పూర్తి ప్రజా సహకారం లభించాలనికూడా వీరు తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు. సభను సమావేశపరచినవారికి తమ అభినందనలను తెలిపారు. సభ విజయవంతం కావాలని ఆశించారు.

తరువాత అధ్యక్షులు శ్రీ బాలయ్యగారు ప్రసంగించారు. వీరు తమప్రసంగంలో గంగపుత్రులకుగల యిక్కట్టులను వివరించారు. ఈసంఘసభ్యులు సంఘం సరైన పంథాలో నడుపటానికి కృషిచేయాలనియు, స్త్రీ విద్య కూడ యీసంఘంలోప్రవేశపెట్టబడాలనియు అన్నారు. గంగపుత్రులు తరువృత్తులలో అభివృద్ధికనబర్చాలనియు, వీరిలో కొందరు వ్యవసాయంకూడ చేయుటకు ప్రయత్నించాలనియు ఉద్బోధించారు. పిల్లల విద్యాభివృద్ధికై పాటుబడాలని సంఘసభ్యులను వీరుకోరారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ లక్ష్మయ్యగారు మాట్లాడుతూ ఈ సంఘం విద్యాకంతులతో నిర్వర్తింపబడాలనియు, సంఘాభివృద్ధికై వీరు అధికకృషి సల్పాలనియు ఉద్బోధించారు. ఈసంఘం తన కార్యక్రమాచరణలో భారతదేశాభిప్రాయాలకు అనుగుణంగాను, దేశశ్రేయస్సును మనస్సులో నుంచుకొని కార్యాచరణకు బాటుకొనాలనియు, కూడ వీరు ఉద్బోధించారు.

(ఎ.ఎస్.ఎస.)

ఇండియాఆస్ట్రేలియా రేడియో పోస్ట్ సర్వీసు

కొత్తఢిల్లీ, జూన్ 26

ఇండియా ఆస్ట్రేలియా రేడియో టెలిఫోను సర్వీసు కాలములో ఈ క్రింది మార్పులు చేయబడినట్లు విదేశవార్తా సౌకర్యాల డైరెక్టరు జనరలు నేడొక ప్రకటన చేశారు. మామూలుగా ఈ సర్వీసు ఉదయం 11-0నుంచి 2-30 వరకుసాయంత్రం 7-30 నుంచి రాత్రి 12 గం॥ ఆదివారాలతో సహా అన్నిలోజులూ ప్రజలకు అందుబాటులో వుంటుంది.

అత్యవసరమైన సందర్భాలలో, అందుకు సంబంధించిన నియమావళికి లోబడి ఈసర్వీసు ఆదివారాలతో సహా అన్ని రోజుల్లోనూ రాత్రి 12 గం 15 ని. నుంచి తెల్లవారుఝాము 5గం. 30 ని. వరకు ఉదయం 9-30 నుంచి 11-30 గంటలు ప్రజలకు అందుబాటులో వుంటుంది.

హైద్రాబాద్ రాష్ట్ర గ్రామస్థులు తమ అభివృద్ధికై ప్రభుత్వంతో సహకరించడానికి శ్రద్ధ కనబరుస్తున్నారు. ఈ బొటో గొట్టుపర్తి గ్రామస్థులు త్రివ్వకంనుండి నుట్టిని తొలగించడాన్ని చూపుతున్నది. పబ్లిక్ వర్క్సు, కార్మికశాఖల ఉపమంత్రి శ్రీ ముదిగొండ సిద్ధ రాజలింగం వారికి తోడ్పడుతున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

కేంద్రం తీసుకొనిన తెలంగాణాకు అన్యాయం

సికింద్రాబాద్, జూన్ 26

శ్రీ పోడూరి జగన్నాథంగారి లా తెలుపుచున్నారు:

కేంద్ర ప్రభుత్వము, ఒక సంవత్సరము క్రితము విశ్వవిద్యాలయ కమిటీని ఏర్పరచినది. దీనికి అధ్యక్షులు జాకీర్ హుస్సేన్‌గారు యీకమిటీ యింత వరకు ఏ విషయములోను వారి అభిప్రాయాలను యీయలేదు. కాని ఉస్మానియా యూనివర్సిటీని కేంద్రము తీసుకోవాలని, దక్షిణ భారతదేశానికి దీనిని హిందీ యూనివర్సిటీగా మార్చాలని, ఉద్ఘాటించారు. అధ్యక్షులు విశాలాంధ్ర ఏర్పడే యీ సమయములో హైద్రాబాదు విచ్ఛిత్తి ఏ రీతిగా మారుతుందో తెలియకుండా, పున్నయీ సమయంలో యిటువంటి నిర్ణయాలు తగవని ఆంధ్రులుఏకకంఠంతో చెప్పాలి. కేంద్ర ప్రభుత్వముకైల్వే విషయంలో కొంత సెంట్రల్, కొంత బెంగాల్, నాగపూరు, బీహార్, కొంత సదరన్ కైల్వేలలో కలిపి, ఆంధ్రుల ప్రతిపత్తి గౌరవము లేకుండా చేసింది. విశాలాంధ్ర ఏర్పడిన తరువాత మనమెంతో కష్టపడితేగాని కైల్వే విషయంలో ఆంధ్రిజోక్ ఏర్పడదు. అదే రీతిగా యిపుడు ఉస్మానియా యూనివర్సిటీని వదలుకొంటే, విద్యా విషయంలో తెలంగాణా వెనుకపడిపోతుంది. భవిష్యత్‌లో గంజామ్, కోరాపుట్, బస్తరు,చాందా,సర్కారు జిల్లాలకు హైదరు ఆంధ్రా యూనివర్సిటీ రాయలసీమకు, తిరుపతి వెంకటేశ్వరా యూనివర్సిటీ, యిక తెలంగాణాకు, ఉస్మానియా యూనివర్సిటీని, తెలంగాణా యూనివర్సిటీగా మార్చుకొని, ఒకదానికొకటి అఫిలియేట్ చేసుకొని విశాలాంధ్రపరిపాలన చేయవలసి వుంటుంది. యిప్పుడుఉస్మానియా యూనివర్సిటీని కేంద్రము తీసుకుంటే, తెలంగాణా ప్రజలు, భవిష్యత్‌లో చాల అవస్థపడతారు. వారికి మరల క్రొత్త విశ్వవిద్యాలయాన్ని స్థాపించవలసి వస్తుంది. ముఖ్యము ధనమునకే క, సదుపాయములన్నిటికీ అవస్థపడతాము. అందుకని నాకు ఒకేవిషయముతోస్తోంది. ఎవరిని బాధించ నక్కరలేదు. దక్షిణ భారతములోహిందీప్రచారమునకే కేంద్రప్రభుత్వము నిర్ణయించుకొంటే, మద్రాసులోవున్నదక్షిణహిందీప్రచార సభను తీసుకొని. హిందీ విశ్వవిద్యాలయముగా మార్చుకొనవచ్చును. గాంధీ మహాత్ముడు యీ దక్షిణహిందిప్రచార సభపై ఎన్నో ఆశలు పెట్టుకొని వుండేవారు. దాని అభివృద్ధికొరకు మహాత్ముడు ఎంతో పనిచేసినాడు. ప్రస్తుతము అది ఎన్నో బ్రాంచీలనుపెట్టి దక్షిణాదిని, ఎంతో చక్కగా పనిచేస్తోంది. అందుకని, హిందీ విశ్వవిద్యాలయంగా హైద్రాబాద్ వున్న ఉస్మానియా, విశ్వవిద్యాలయాన్ని తీసుకొని, తెలంగాణాప్రజలకు, అన్యాయము చేయుటకన్న, ఆంధ్రప్రజల అమూల్యమైన ఆభరణాన్ని తీసుకొని, అనుమానాలు పుట్టించుటకంటే, మద్రాసులోవున్న దక్షిణ హిందీ ప్రచారసభను తీసుకొమ్మని కేంద్రాన్ని మనంకోరాలి. అంతేగాకుండా, బాపూజీ పెట్టుకొన్న ఆశలు ఫలితానికితీసుకురమ్మని,మనము కేంద్రాన్ని వేడుదాము. అంతేగాక కేంద్రప్రభుత్వము హయిద్రాబాదునగరాన్ని ఉపనుఖ్య పట్నంగా తీసుకొనుట, ఉస్మానియా యూనివర్సిటీని హిందీ యూనివర్సిటీగా మార్చుట, విశాలాంధ్రలో వున్న కైల్వేసు పరిసర ప్రాంతాలలోకలిపివేయుట ఆంధ్రుల ఐక్యతకు ఎంత సహకరిస్తాయో పాఠకులు గ్రహించ ప్రార్థన.

నావికులకు శిక్షణ తరగతులు

కొత్తఢిల్లీ, జూన్ 26

విశాఖపట్టణంరేవులోవున్న 'మేఘల' నౌకలో నావికుల శిక్షణపొందడానికి అభ్యర్థులను ఇండియా ప్రభుత్వ రవాణామంత్రిత్వశాఖకుచెందిననౌకాశాఖ ప్రధానోద్యోగి నిర్ణయిస్తారు. ముద్రాసునగరంలోని పాతహైకోర్టుభవనంలోని నౌకా శాఖ ప్రధానోద్యోగి కార్యాలయంలో 1954జూలై 2 వ తేదీ శుక్రవారంనాడు ఈనిర్ణయాలు జరుగుతాయి.

ఎన్నిక అయిన అభ్యర్థులకు డెక్, ఇంజన్‌రూము రేటింగులశిక్షణ మూడు మాసాలపాటు ఇవ్వబడుతుంది.శిక్షణ ఇవ్వబడే కాలానికి భోజన,వసతిఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది.

అభ్యర్థులు అంగసౌష్ఠవం కలిగినవారై, 18నుంచి22 సంవత్సరాలలోపు వయస్సువారై వుండాలి. కాయకష్టం చేసే కుటుంబాలు, సముద్రవిహారం చేసే కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు ముందు అవకాశం ఇవ్వబడుతుంది. గతసెలలో పైఅధికారముందు హాజరై, ఎన్నిక కాబడనివారి దరఖాస్తులు పరిశీలించబడవు.

మెట్రిక్ పరీక్ష తరగతులు

హయిద్రాబాద్, జూన్ 26

మెట్రిక్ పరీక్షలో నుత్తీర్ణులైప్రభుత్వ ప్రభుత్వేతర పాఠశాలలయందు పనిచేయుచున్న ఉపాధ్యాయులకును, ఉపాధ్యాయినులకును ట్రైయినింగ్ వలన లాభము కలిగించుటకై విద్యాశాఖవారు హైదరాబాదు కట్టెలకుంటలోని ఆంధ్ర విద్యాలయమువారికి తెనుగుద్వారా పైతరగతులను ప్రతిదినము సా॥ 5నుండి 8-30 వరకును నడుపుట కవకాశ మొసగియున్నారు.సరుద్యోగులై మెట్రికుపరీక్షలో నుత్తీర్ణతనందితెల్గు యినింగు వలన లాభము బడయదలచిన వారును చేర్చుకొనబడుదురు. తెల్గు యినింగు తరగతులు 1954సం॥ జూలై1తేదినుండి ప్రారంభింపబడును. చేరదలచినవారు జూన్ 28తేదీలోగాప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులనుపంపుకొనవచ్చును. ఇతరవివరములు ప్రధానోపాధ్యాయుల నడిగి తెలిసికొనవచ్చును.

బొలారంలో నూలుపరిశ్రమల కేంద్రము

సికింద్రాబాదు, జూన్ 26

జూలై 27 న భారత మాజీనూలు పరిశ్రమలకేంద్రము,సాయంత్రం 5-30 లకు 13 నెం. బంగళా [బాలికోన్నత పాఠశాలఎదురుగా] బొలారంలో ప్రారంభోత్సవంజరుగుతుంది.

కామర్సుశాఖమంత్రి శ్రీ బిందుగారి చేప్రారంభోత్సవం చేయబడుతుంది.

అమ్మకమునకు

(1) సెకెండ్ హ్యాండ్-హ్యాండ్‌ప్రెస్సు-డెమ్మిసైజు
(2) „ వేయింగు మిషను 1/2 టన్ను
(3) „ కార్డుబోర్డు కట్టింగు మిషను
(4) „ ప్రెస్సింగు మిషన్ పెద్దది
(5) „ ఇంగ్లీషు కేసులు, స్టాండ్లు
(6) „ రూలింగ్ మిషన్

పై వాటిని కార్యాలయపు వేళలో చూచి బేరమాడవచ్చును.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

ఆంధ్ర దేశమంతటను నూతన రికార్డులచే నిండియున్నది.

సంవత్సరములో గొప్ప సంగీతము మరియు ఆకర్షణీయ చిత్రమని పొగడబడుచున్నది.

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్

రాజు-పేద

(తెలుగు)

తారాగణము:

యన్. టి. రామారావు, శేలంగి, యస్. వి. రంగారావు, లక్ష్మీరాజ్యం, ఆర్. నాగేశ్వరరావు, అమ్మాజి, సుదర్శనాకర్.

సంగీతము: రాజేశ్వరరావు.

డైలాగులు: పినిసెట్టి

లైరిక్స్: త్రిపి అండ్ కోసరాజు.

ఆర్టు: వాలి.

యువరాజు-బీదవాని యొక్క అద్భుత ఆకర్షణీయగాథ

త్వరలో మీ నగరములో విడుదల కానున్నది.

చక్రి యారిలీజ్.

EDITED PRINTED AND PUBLISHED BY N. NA REDDY M.A., FOR THE GOLKONDA P LTD., AT GOLKONDA PRESS, HYDER